19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం 28 నవంబరు 2025
పేజీలు 8

# ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ

## 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు

## రైతుసేవలో మన మంచి ప్రభుత్వంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్




బల్లికురవ, మేజర్‌న్యూస్: అర్హత కలిగిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ ద్వారా పెట్టుబడి సాయం అందిస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన రైతు సేవలో - మన మంచి ప్రభుత్వంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. కేవలం ప్రభుత్వం వైపు నుంచి మాత్రమే కాకుండా రైతులు కూడా పంట మార్పిడిపై దృష్టి సారించి మెరుగైనా దిగుబడులు సాధించాలని కోరారు. సేంద్రీయ వ్యవసాయం దిశగా అన్నదాత లు అడుగులు వేస్తే బాగుంటుందని, పంటలకు పురుగుమందు వాడకం తగ్గించాలని సూచించారు. గత ప్రభుత్వం రైతులకు ధాన్యం కొనుగోలు డబ్బును చెల్లించలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. రైతు సేవలో మన మంచి ప్రభుత్వంలో ప్రసంగించిన మంత్రి మొదటి విడతలో ఇనాం భూముల రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు

మిగతా 8లో





# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి

సూర్యప్రతినిధి, ఒంగోలు

మార్కాపురం జిల్లాగా ప్రకటించిన నేపథ్యం లో ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తు ముల అశోక్‌రెడ్డిలు గురువారం సీఎం చంద్ర బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞ తలు తెలియజేశారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయంలో గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆశలు ఫలించాయి. అయితే నియోజకవర్గంలోని ఆరు మండలాలు కనిగిరి డివిజన్‌లో కలుస్తాయనే అనుమానాలు, ఆందోళనలు ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో, ఈ సమస్యను అత్యంత ప్రాధా న్యంగా తీసుకుని

మిగతా 8లో

# మంత్రి స్వామి చొరవతో ప్రకాశం భవనంలో మరో లిఫ్టు ఏర్పాటు

- లిఫ్టు నిర్మాణానికి రూ.47 లక్షలు మంజూరు
- దివ్యాంగులకు సౌకర్యార్థం లిఫ్టు, మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశం
- మంత్రి స్వామికి జిల్లా యంత్రాంగం, దివ్యాంగులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరో లిఫ్టు అందుబాటులోకి రానున్నది. దివ్యాంగులకు టాయిలెట్లు, ఒకేసారి 13 మంది వినియోగించుకునేలా లిఫ్టు నిర్మించేలా రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం దివ్యాంగుల సంక్షేమ శాఖ నుంచి రూ.47 లక్షలను మంజూరు చేశారు. వీటిలో మొదటి విడతగా రూ.23.5 లక్షలను విడుదల చేశారు. వివిధ పనుల నిమిత్తం ప్రకాశం భవనానికి వచ్చే ప్రజలకు ఉపయోగపడేలా ఈ నిధులతో పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరుకు ఆయన సూచించారు. దివ్యాంగులకు ప్రత్యేక టాయిలెట్లు, లిఫ్ట్ సౌకర్యాన్ని కల్పించేలా నిధులు విడుదల చేసిన మంత్రికి జిల్లా యంత్రాంగం కృతజ్ఞతలు తెలిపింది. ఇప్పటికే ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తన ఎంపీ ల్యాడ్స్ నిధులతో కలెక్టరేట్‌లో లిఫ్ట్ ఏర్పాటుకు సహకారం అందించిన విషయం తెలిసిందే. ప్రకాశం భవనంలో కల్పిస్తున్న ఈ సదుపాయాలపై ప్రజలు, ముఖ్యంగా దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మెప్మాలో లోతైన విచారణ

## అవినీతి ఆర్పీలు, అధికారులపై డేగ కన్ను

## దొంగ గ్రూపులతో సభ్యులను మోసం చేసిన తీరుపై ఆరా

## ఆర్పీలు, బ్యాంకులు, మెప్మా అధికారులు పాత్రపై అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం

## మెప్మాలో విచారణ చేపట్టిన మెప్మా రాష్ట్ర ఉన్నతాధికారులు




ఒంగోలు, మేజర్‌న్యూస్: మెప్మాలో అవినీతిపై లోతైన విచారణ జరుగుతోంది. దొంగ గ్రూపులు సృష్టించి అమాయకుల సొమ్మును కాజేసి, బ్యాంకులను బురిడీ కొట్టిం చిన ఆర్పీలు, ఆ శాఖలో అధికారు లను విచారించేందుకు టీం రంగం లోకి దిగింది. ఈ క్రమంలో ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం మెప్మా లో విచారణ చేపట్టారు. వివరా ల్లోకి వెళితే... ఒంగోలు కార్పొరేషన్ పరిధి లోని కేశవస్వామిపేటకు చెందిన విఘ్నేశ్వర మహిళా సమాఖ్యకు చెందిన సంఘాల సభ్యులకు 2022లో బ్యాంకు మంజూరు చేసిన రుణ మొత్తంలో వారికి తెలియకుండా ఆర్పి కె.దివ్యశాంతి కొంత మొత్తం తీసుకున్నట్లు సంఘ సభ్యులు తెలి పారు. మెప్మా పిడి పి.శ్రీహరి ఐదుగురు సభ్యులతో కమిటి ఏర్పాటు చేసి విచారణ చేపట్టిన ప్రాథమిక నివేదికను ఉన్నత కార్యాలయానికి పంపించారు. తదనుగుణంగా విఘ్నేశ్వర మహిళా సంఘాల ఆర్పి దివ్యశాంతి, సంఘాలకు సంబంధించి జరిగిన అక్రమాలపై విచారణ చేప ట్టేందుకు హెడ్ ఆఫీస్ నుంచి ఐదు మంది సభ్యులతో కూడిన కమిటీ ఎస్.ఆదినారాయణ, ప్రభావతి, స్టేట్ మిషన్

మిగతా 8లో

# పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ కొండంత అండ

## ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు

## కొండేపి నియోజకవర్గంలో 106 మందికి రూ.55.08 లక్షలు మంజూరు

## లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : పేద ప్రజలకు ఆర్థికంగా అండ ఉండాలన్న ఉద్దేశ్యంతో వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగు తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో 106 మంది లబ్ధిదారులకు రూ.55.08 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడు తూ రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, సంతో షంగా ఉండాలని, ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆర్థికంగా నష్ట పోరాదన్న ఉద్దేశ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికినీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. కొండపి నియోజకవర్గ పరిధిలో 106 మందికి 55 లక్షల 8 వేలు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 1167 మంది లబ్ది దారులకు 9.4 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. కొండపి నియోజక వర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం పట్ల ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెల్పు తున్నట్లు మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## చిన్నారులకు మండల స్థాయి ఆటల పోటీలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్షా ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు స్థానిక మండల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో,జిల్లా కో-ఆర్డినేటర్ అనుమతిలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల శిక్షణ కేంద్రం నందు గురువారం ఆటల పోటీలు నిర్వహించారు.ఈ ఆటలలో జూనియర్, సీనియర్ విభాగములుగా చిన్నారులను విభజించి వారి స్థాయికి,సామర్థ్యానికి అనుగుణంగా చేయగల్గిన ఆటలు(డ్రాయింగ్,రన్నింగ్ మరియు మ్యూజికల్ చైర్) ఆడించారు.గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందించారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు యం.రంగయ్య,ఎస్ కె వలి,ఇఇ డి.దోచర్ల కె.రత్నాకర్, డి.మోరీ ఇవాంజెలియన్ మరియు ప్రత్యేక అవసరాలుగల చిన్నారులు పాల్గొన్నారు.

## తెలుగు యువత అధ్యక్షుడిగా సయ్యద్ నిజాం




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఉర్దూఘర్ - షాదీ ఖానా నూతన కమిటీ ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా నిజాంను నియమించినట్లు తెలిపారు .

## ప్లాస్టిక్ రహిత చీరాల కోసం కృషి చేయాలి



చీరాల, మేజర్‌న్యూస్: ఈరోజు మన చీరాల మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత చీరాల కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మించాల సాంబ శివ రావు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిగా ప్లాస్టిక్ రహిత చీరాల పోస్టర్ ను రిలీజ్ చేసి మున్సిపల్ శాఖ అందరికి స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందచేశారు ఈ కార్యక్రమం లో మేనేజర్ శ్రీనివాస్ రావు గారు మరియు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు , ఏఈ రవి కుమార్,మరియు ఎన్విరాన్మెంటల్ ఏఈ శ్రీమతి డి.గీతా శ్రీ పాల్గొని స్వచ్ఛ మరియు ప్లాస్టిక్ రహిత చీరాల కి తమ వంతు కృషి చేస్తామని అని ప్రతిజ్ఞ చేశారు.



## మాజీ సైనికుడి తనయుడి వివాహంలో తాండ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని 11 వార్డ్ విద్యానగర్లోని లూథరన్ చర్చిలో గురువారం జరిగిన మాజీ సైనికుడు మోపర్తి దీనగిరి రత్న కుమారిల కుమారుడు సందీప్ కుమార్ మేఘనాల వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. వారి వెంట అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట ఆశేషారెడ్డి ట్రెజరర్ పువ్వాడ ఎల్లమంద సీనియర్ మాజీ సైనికులు బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు తోట దుర్గారావు కొలసాని వెంకట్రావు కే అంజనేయులు పసుపులేటి ప్రసాదు డి వెంకటేశ్వర్లు ఎస్బిఐ సోమలు, నల్లాడి దాసు కొలసాని వేణుగోపాల్ బాల వెంకట కృష్ణారెడ్డి హుడా నాగరాజు కొమరంట్ల ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడివోగా బండ్లమూడి సుజాత



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న బండ్ల మూడి సుజాత డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొంది పిట్టలవాని పాలెం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**




ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం సేకరణ ప్రక్రియను అధికారులు మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. నియమించిన నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలకు వెళ్లి అక్కడే ఉండాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి తక్షణమే కలెక్టరేట్ కు సమాచారం పంపాలన్నారు. అధికారులకు కేటాయించిన ఆయా ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించాలన్నారు. ఈనెల 30వ తేదీన, డిసెంబర్ ఒకటో తేదీన బాపట్ల జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిందన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైనన్ని టార్పాలిన్ పట్టలు కొనుగోలు చేశామన్నారు. వర్షం రాకముందే ధాన్యం ఆరబెట్టుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తేమ 17 శాతానికి రాగానే ఆర్ఎస్ కె లలో ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు గోనె సంచులు సమృద్ధిగా కేటాయించామన్నారు. రైతులు ఎవరు కాల్ చేసినా అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. జీపిఎస్ నమోదు చేసుకున్న వాహనాలను మాత్రమే అందుబాటులో ఉంచాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 505 వాహనాలను ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపిలో పాకిస్తాన్ జెండా కలకలం




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చరల్ బీఎస్సీ సెకండ్ ఇయర్ చదువుతున్న శశికిరణ్ సబ్జెక్ట్లలో ఫీల్ అవ్వడంతో కాలేజీకి రాకుండా బయట తిరుగుతూ కళాశాల యాజమాన్యానికి తెలియకుండా హాస్టల్లో ఉంటున్నాడు.అదే కళాశాలలో అగ్రికల్చరల్ బీఎస్సీ నాలుగవ సంవత్సరం చదువుతున్న తోటకూర వీర శివ కోటేశ్వరరావు పాకిస్తాన్ జెండా తన ఛాతి మీద పెట్టుకుని ఉన్న ఫోటోను శశికిరణ్ వాళ్ళ కాలేజ్ గ్రూపులో పోస్ట్ చేశాడు. ఫోటోను కాలేజ్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేసి పాకిస్తాన్ దేశ జెండాతో ఉన్న వీడియో కావాల్సిన వాళ్ళు డిఎమ్ కి మెసేజ్ చేయండి అని శశికిరణ్ పోస్ట్ చేశాడు. ఈ విషయం పోలీసులకు చేరడంతో ఈ విషయంపై బాపట్ల జిల్లా పోలీసులు ఇద్దరు విద్యార్థులను అదుపు లోకి తీసుకుని విచారి స్తున్నట్లు సమా చారం.డిఎమ్ కి మెసేజ్ చేస్తే వీడియో పంపుతాను అని అనడంలో అర్థం ఏమిటి ఆ డిఎమ్ అంటే అర్థం ఏమిటి పంపించే వీడియోలు ఏమున్నది అనే కోణంలో పోలీసు వారు విచారిస్తున్నట్లు సమాచారం.దీనిపై బాపట్ల జిల్లా ఎస్పీ బీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ఏఐ జనరేటెడ్ ఫోటోగా గుర్తించినట్లు తెలిపారు. జెండాతో ఫోటో, జండా లేకుండా ఫోటోలను గుర్తించామని పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని తెలిపారు.

# గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పల్లపట్ల గ్రామంలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని నాణ్యత, తేమ శాతాన్ని ఏవో చుక్కా విజయరాజుతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు.అనంతరం రైతన్న మీ కోసం సర్వేకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే సేవలను మరింత దగ్గర చేయడం, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే రైతన్న మీ కోసం సర్వే ప్రధాన ఉద్దేశమని చెప్పారు.రైతుల అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలను నేరుగా నమోదు చేసి తక్షణ చర్యలు తీసుకునేందుకు ఈ సర్వే దోహదం చేస్తుందని వివరించారు. రైతులు ధాన్యం విక్రయానికి తొందరపడి దళారులు, మధ్యవర్తులకు అమ్మకుండా, ప్రభుత్వ మద్దతు ధరకే విక్రయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మండలంలో రూ.2.80 కోట్లతో శంకుస్థాపన



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో పాలకులు దోచుకోవటం తప్ప గ్రామాలలో అభివృద్ధి మర్చిపోయారు అని అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని చెరుకుపల్లి సంత బజార్ హైవే నుండి శివాలయం వరకు డి ఎం ఎఫ్ గ్రాంట ద్వారా సైడు డ్రైనేజ్, సిమెంటు రోడ్డుకు కోటి రూపాయలు మంజూరు అయ్యాయి. అలాగే నడింపల్లి నుండి గోవాడ వెళ్లే రహదారికు బిటి రోడ్డు నిర్మాణం కొరకు ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ గ్రాండ్ ద్వారా కోటి 80 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టి అంతా నియోజకవర్గం అభివృద్ధిపైనే ఉంది అని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క మారుమూల గ్రామాన్ని సైతం అభివృద్ధి చేయాలి అనే లక్ష్యంతో మంత్రి అనగాని పనిచేస్తున్నారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, జనసేన పార్టీ సమన్వయకర్త భాస్కరరావు, ఎం ఆర్ కే మూర్తి, పూసదపు కుమారస్వామి, దివి రాంబాబు, విశ్వం శెట్టి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వర్రావు, దివి శ్రీనివాసరావు, మల్లాది రామకృష్ణ, గోగు నేను వసుధ, పులి కొండలు తదితరులు పాల్గొన్నారు.



## మేకల పెద్ద పోలయ్య కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల మండలం గవిని వారి పాలెం గ్రామ నాయకులు గవినిమేకల పెద్దపో లయ్య ఇటీవల అకాల మరణం చెందారు. గురువారం గవినివారి పాలెంలో మృతుని స్వగృహం నందు జరిగిన పెద్దకర్మ కార్యక్రమంకు హాజరైయినా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య గవినిమేకల పెద్దపోలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలఅండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## పాఠశాలను అకడమిక్ కమిటీ తనిఖీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్:యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అకడమిక్ ఫోరం అధ్వర్యంలో పాఠశాలను గురువారం తనిఖీలు నిర్వహించడం జరిగినదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు.బి సుగుణ మణి తెలియజేశారు.ఉపాధ్యాయుల పనితీరు, మూల్యాంకన విధానాలు, పాఠ్యాంశాల బోధనా తీరు, రికార్డుల పరిశీలన ,విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ అకడమిక్ ఫోరంకు ఛైర్మన్ గా జిల్లా ఉప విద్యాశాఖాధికారి సురేష్, కన్వీనర్ దేవరాజు తదితర జిల్లా అకడమిక్ ఫోరం సభ్యులు బృందం పరిశీలనలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



వేమూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలం వెల్లబాడు గ్రామానికి చెందిన వెల్లబాటి వంశీ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో రూ.2,00,000 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వెల్లబాటి వంశీ కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు గురువారం అందించారు.





# అంతర రాష్ట్ర ద్విచక్రవాహనాల దొంగల ముఠా అరెస్ట్

## మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ బి.ఉమామహేశ్వర్

సూర్య ప్రతినిధి బాపట్ల


జల్సాలకు, చేడు వ్యాసనాలకు అలవాటు పడి డబ్బుల కోసం ఇంటి ముందు, దుకాణాల ముందు పలు ప్రాంతాల్లో పార్క్ చేసియున్న ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేసుకొని ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు సభ్యుల అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను బాపట్ల జిల్లా సిసిఎస్,అమృతలూరు పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ బాపట్ల, పల్నాడు, గుంటూరు, కృష్ణాజిల్లాలలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు అంతరాష్ట్ర దొంగలను సిసిఎస్, అమృతలూరు పోలీసులు సంయుక్తంగా పట్టుకోవడం జరిగిందని అన్నారు. వారి వద్ద నుండి 16.5 లక్షల విలువ 23 బైక్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆరుగురు సభ్యుల ముఠాలోని అందరిపై పలు పోలీస్ స్టేషన్లో కేసులు ఉన్నాయని వీరంతా పల్నాడు జిల్లా వినుకొండ వసూలుగా విచారణలో గుర్తించడం జరిగిందని అన్నారు.బైక్ చోరీలకు పాల్పడుతున్న వారిలో ప్రధాన నిందితుడు వినుకొండకు చెందిన కొమ్మ వెంకట సాయితో పాటు అతని సోదరుడు అయినా కొమ్మ సాయికృష్ణ, సంపంగళినాని, సయ్యద్ నాగూర్ వలి,పందుల రమేష్ బాబుతో పాటు ప్రకాశం జిల్లా పొదిలి మండలంకు చెందిన బండి శివారెడ్డిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. బైక్ దొంగల ముఠా ను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన జిల్లా సిసిఎస్ పోలీసులను మరియు అమృతలూరు పోలీస్ అధికారులను సిబ్బందిని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అభినందించారు. సిసిఎస్, అమృతలూరు పోలీస్ అధికారులకు సిబ్బంది రివార్డులను ఎస్పీ ఉమా మహేశ్వర్ చేతుల మీదుగా అందజేశారు.

## ఘనంగా మాజీ ఎంపిపి కటారి రాజు వర్ధంతి

పొదిలి, మేజర్ న్యూస్: మాజీ ఎంపీపీ డాక్టర్ కటారి రాజు ఏడవ వర్ధంతి వేడుకలు గురువారం ఆయన కుమారుడు భరత్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్ లు మాజీ ఎంపీపీ డాక్టర్ కటారి రాజు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ దివంగత డాక్టర్ కటారి రాజు రాజకీయ, వైద్య రంగంలో చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంపి డాక్టర్లు యాస్ధన్, సందాని, మస్తాన్, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని ఈ.నిడమానూరు గ్రామంలో బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి తీరుపై బి.నిడమానూరు హైస్కూల్లో విచారణ చేపట్టిన డిప్యూటీ డీఈవో చంద్రమౌలేశ్వరరావు, జిసిడిఓ హేమలతలు విచారణ చేపట్టారు. బ్రాహ్మణ నిడమానూరు గ్రామంలోని జిలా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలను లైంగికంగా వేధిం చాడని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు బక్కమంతుల వినయ్‌పై నాగుప్పలపాడు పోలీసుస్టేషన్లో కేసు నమోదు చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు విద్యార్థినులను లైంగికంగా వేధింపులకు గురిచేశాడని పోలీసులు క్రైమ్ నెంబర్ 203/2025 అండర్ సెక్షన్ 75 బిఎన్ఎస్ సెక్షన్ 10,12 ఆఫ్ పోక్సో చట్టం కింద కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల ఉప వర్గీకరణ చేయడం పట్ల హర్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల ఉద్యోగులపదోన్నతుల లో జీవో ఎం.ఎస్ 127 ద్వారా ఉపవర్గీకరణ చేస్తూ జిఓ చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ తెలియ జేశారు. గురువారం ఒంగోలులోని స్థానిక ఎంఎస్‌పిఎస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగానే ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీ గ్రూపులుగా వర్గీకరించడం జరిగిం దని, దీని ద్వారా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పిఎస్ ప్రతి నిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్,బండారు సురేష్, పొగడ్త నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు మేయర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

### మీడియాతో యానాది సంఘాల మహా కూటమి డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతిపై అవిశ్వాసం పెట్టడం దారుణమని యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల వేంకటపతి, రాష్ట్ర కన్వీనర్ బత్తిన లక్ష్మీ శేఖర్ పేర్కొన్నారు. నెల్లూరు నగర మేయర్‌పై అకారణంగా అవిశ్వాస తీర్మానం పెట్టడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ గురువారం నాడు ఒంగోలు వచ్చారు. నగరంలో ఉన్న గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు నగర మేయర్‌గా తన పదవికి వన్నె తెస్తున్న స్రవంతిని రాజకీయ పార్టీలకు చెందిన అగ్రవర్ణాలు అవిశ్వాస తీర్మానం పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర కార్యదర్శి చెవూరి వెంకటేశ్వర్లు, నాయకులు చలంచర్ల ప్రసాద్, నారాయణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని టి.అగ్రహారం గ్రామంలో ఏకశిల అభయాంజనేస్వామి విగ్రహ ప్రతిష్ఠ గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి వాయువిగ్రహంతో పాటు బాల ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



## మార్కాపురం నూతన జిల్లాగా ప్రకటించడం పట్ల హర్షం

### సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం నూతన జిల్లాగా ప్రకటించడం పట్ల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గురువారం మండలంలోని అక్కచెరువు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు టిడిపి నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల కన్వీనర్ దొర్నాల అంజిరెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు నరసింహారెడ్డి, పుట్ట ఏడుకొండలు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీల నిర్వహణ

సంతమాగులూరు మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న2026 పారా ఒలంపిక్ క్రీడలలో పాల్గొనేందుకు అర్హత సాగించేందుకు సమగ్ర శిక్ష బాపట్ల వారి ఆదేశానుసారం దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలో నిర్వహించినట్లు ఎంఈఓ లు వి కోటేశ్వరరావు దినేష్ కుమారులు తెలిపారు సంతమాగులూరు ఎంపీపీ పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు జూనియర్ సబ్ జూనియర్ విభాగాలలో ఆటలు పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థుల జాబితాను జిల్లాఅధికారులకు పంపినట్లు వారు తెలిపారు క్యారమ్స్ డిస్కస్‌త్రో రన్నింగ్ రేసు స్కిప్పింగ్ షార్ట్‌తోలలో పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ వి కోటేశ్వరరావు దినేష్ కుమార్‌లు తెలిపారు.

## కోటి సంతకాల పత్రాలను అందించిన కోవెలకుంట్ల



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణలో భాగంగా కంబాలపాడు 13,14 వార్డులకు సంబంధించి కోటి సంతకాల సేకరణ పత్రాలను గురువారం మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు రాష్ట్ర పంచాయతీరాజ్ జనరల్ సెక్రెటరీ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి కి అందజేశారు.కార్యక్రమంలో నారాయణ రెడ్డి,జగన్,రావులపల్లి వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి(లారీ) తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడాకారుల శిక్షణ




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖో ఖో అండర్ 14 బాలురు, బాలికల క్రీడాకారుల శిక్షణ గురువారంతో ముగిసింది. అనకాపల్లి జిల్లాలోని లంకపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగబోయే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే ప్రకాశం జిల్లా ప్లేయర్స్ శిక్షణా శిబిరం ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ముగిసింది.ఈ శిక్షణా శిబిరానికి ముండ్లమూరు గ్రామ పెద్దలు, ప్రజలు, ముండ్లమూరు మండలం అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయిలు, పాఠశాలల సిబ్బంది, ముండ్లమూరు జడ్పీ హై స్కూల్ సిబ్బంది ,గ్రామ సర్పంచి మేదరమెట్ల నారాయణమ్మ, స్కూల్ చైర్మన్ చుక్క శేషయ్య సహాయసహకారం తో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని స్కూల్ హెడ్ మాస్టర్ ఎల్.మాధవి లతా తెలిపారు. అదే విధంగా ముండ్లమూరు హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న వరగాని రాజేష్ కూడా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నాడని అని పిడి ఇంతా సోమ శేఖర్‌రెడ్డి చెప్పారు.

సూర్య www.suryaa.com





## సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణానికి నిధులు కేటాయించాలి: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రెవిన్యూ సబ్ రిజిస్ట్రర్‌ల శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. సచివాలయంలో గురువారం మంత్రి అనగా నిని డాక్టర్ లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి ప్రకాశం జిల్లాలో దర్శిని కొనసాగించడం పట్ల ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అవసరమైన సుమారు రెండు కోట్ల నిధుల అంచనాలతో మంత్రికి వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి అనగాని సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. అదే విధంగా దర్శి నియోజకవర్గంకి రెవిన్యూ డివిజన్‌గా అద్దంకి ఉంటుందని కూడా ఈ సందర్భంగా మంత్రితో జరిగిన చర్చలలో వివరించినట్లు ఆమె తెలిపారు. మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌తో కూడా ఆమె మర్యాదపూర్వక భేటీలో మాట్లాడారు. యువత విద్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు లక్ష్యంగా నా పయనం నడుస్తుందని డాక్టర్ లక్ష్మి ఎంపీ సతీష్‌తో కొంతసేపు మాట్లాడారు.

# అద్దంకి పునర్ వైభవానికి నాంది

- గొట్టిపాటి రవికుమార్ నాయకత్వానికి, ప్రజాప్రభుత్వ నిర్ణయాలకు ప్రశంసల వెల్లువ
- సాహితీవేత్తలు, సంఘసేవకులు, పద్యకవులు స్పందన

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకిని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడం, అద్దంకిని కొత్త రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడం నేపథ్యంలో, అద్దంకి ప్రజల్లో అపార ఆనందం నెలకొంది. ఈ చారిత్రక నిర్ణయానికి చొరవతీసుకొని ప్రజల వాంఛ సఫలం చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై సాహితీవేత్తలు, సంఘసేవకులు, పద్యకవులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ప్రశంసల వర్షం కురిపించారు. గొట్టిపాటి రవికుమార్ నాయకత్వాన్ని సమర్థిస్తూ ఈ నిర్ణయం అద్దంకి పునర్వైభవానికి తొలి అడుగు అని ఏకస్వరంగా అభిప్రాయపడ్డారు.

**పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి**
**(సాహితీ కౌముది అధ్యక్షులు)**



అద్దంకిని బాపట్ల జిల్లాలో కలపడం తర్వాత ప్రజల్లో ఏర్పడ్డ నిరాశను తొలగించిన నిర్ణయమిదని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సాగిన ధర్నాలు, ర్యాలీలు ఫలితాన్ని వ్వక పోయినా, గొట్టిపాటి దూరదృష్టి, సంక ల్పస్ఫూర్తి వల్ల అసాధ్యం అనుకున్నది సుసాధ్యమైందన్నారు. అద్దంకికి మంత్రి పదవి రావడం 70 ఏళ్లలో తొలిసారి సంభవించిన గొప్ప గౌరవమని అభినందించారు.

**డా. యు. దేవపాలన (జానపదకళాపీఠం అధ్యక్షులు)**



ప్రభుత్వ నిర్ణయం అద్దంకి చరిత్రలో కొత్త అధ్యాయం వ్రాసిందని పేర్కొన్నారు. ప్రజలు కోరుకున్న విలీనం అమలు కావడంలో గొట్టిపాటి రవికుమార్ కృషి అపూర్వమని, ప్రజల సమస్యలపై వీరు చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయం అని తెలిపారు.

**వారణాసి రఘురామశర్మ**
**(సాహితీ కౌముది గౌరవాధ్యక్షులు)**



ఒకప్పుడు యువగళం పాదయాత్రలో నారాలోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టిన ప్రభుత్వానికి, ముఖ్యంగా ఆ హామీని కార్యరూపంలోకి తెచ్చిన గొట్టిపాటికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అద్దంకి అభ్యుదయ పథంలో ముందుకు సాగేందుకు ఇది కీలక నిర్ణయమని అన్నారు.

**శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం**

అద్దంకికి చారిత్రక నేపథ్యం ఉన్న ప్పటికీ పరిపాలనా పరంగా నిలిచి పోయిన అభివృద్ధికి ఇప్పుడు మేలిమ లుపు ఈ నిర్ణయమని పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్‌గా అవతరించడం అద్దంకి ప్రజల దశాబ్దాల కల నెరవేరడమేనని అభినందించారు. ప్రగతి శీల కార్యక్రమాలు చేపడుతున్న మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

**డా. దివాకరదత్తు (అధ్యక్షులు - 'సృజన' సంస్థ)**



"అభివృద్ధి దిశగా అద్దంకిని తీసుకెళ్లే మహత్తర నిర్ణయం ఇది. రెవెన్యూ డివిజన్ హెూదా అద్దంకికి కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుంది. ఇలాంటి ప్రజాహిత నిర్ణయాలు తీసుకున్న మంత్రి రవికుమార్ కి 'సృజన' సంస్థ తరఫున అభినందనలు."

**డి.వి.యం. సత్యనారాయణ**
**(ప్రముఖపద్యకవి)**



రాష్ట్ర విభజన తర్వాత అద్దంకి ఎదుర్కొన్న పరిపాలనా ఇబ్బందులకు ఈ నిర్ణయం శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. అద్దంకిని తిరిగి ప్రకాశం జిల్లాలో విలీనం చేయడం వెనుక గొట్టిపాటి పట్టుదల, ప్రజల పట్ల ఉన్న నిజమైన మమకారం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రెవెన్యూ డివిజన్‌గా అవతరించడం ప్రాంత అభ్యుదయానికి నాంది అని పేర్కొన్నారు.

**చప్పిడి వీరయ్య (రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ-అద్దంకి పూర్వాధ్యక్షులు)**



అల్పాదాయ వర్గాల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు తోపుడు బండ్లు, సైకిళ్ళు, త్రిచక్ర వాహనాలుగొట్టిపాటి ప్రజాహిత దృక్పథాన్ని సూచిస్తున్నాయని అన్నారు. ప్రజల్లో ఆశను నింపిన నాయకత్వం ఇదేనని పేర్కొన్నారు.

**మలాది శ్రీనివాసరావు (రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ ,అద్దంకి పూర్వకోశాధికారి)**



అద్దంకికి మంత్రి పదవి రావడం అపూర్వ గౌరవమని తెలిపారు. అద్దంకిలో కళలాభివృద్ధికి అవసరమైన ఆడిటోరియం, గ్రంథాలయ నిర్మాణం వంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు మంత్రి కాలంలోనే అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భూమిలిచ్చిన రైతులందరికీ న్యాయం చేస్తాం: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం వినియోగంలోకి రావాలంటే భూ సేకరణ తప్పనిసరిగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణపై గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఎత్తిపోతల పథకానికి భూమిలిచ్చిన రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని కలెక్టర్ అన్నారు. చట్టం నిబంధనలు అనుసరించి రైతులకు మేలు చేయడానికే యంత్రాంగం ఉందన్నారు. ఈ పథకం కింద 340.23 ఎకరాల భూ సేకరణ పెండింగ్ లో ఉందన్నారు. కొరిశపాడు మండలం పమిడిపాడు రెవిన్యూ గ్రామం పరిధిలో భూమి సేకరణకు 2011 సంవత్సరంలోనే అధికారికంగా ప్రకటన జారీ అయ్యిందన్నారు. 2013 భూ సేకరణ సవరణ చట్టం ఆధారంగా నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు కోర్టును ఆశ్రయించడంతోనే పెండింగ్ లో ఉందన్నారు. రైతుల అభిప్రాయాలను సేకరించి జిల్లా కలెక్టర్ నిర్ణయంపై నివేదిక ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించిందన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఉప కలెక్టర్ విజయ జ్యోతికుమారి, పమిడిపాడు గ్రామ రైతులు. తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో విద్యార్థులకు మాక్ అసెంబ్లీ నిర్వహణ





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అమరావతిలో విద్యార్థులచే మాక్ అసెంబ్లీ నిర్వహణకు సంబంధించి ఎస్ సి ఈ ఆర్ టి వారి నిర్వహణలో క్వశ్చన్ అవర్ సంబంధించి స్క్రిప్ట్ రైటింగ్ కు మరియు శాసనసభ బిల్లు తయారులో భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయులు గుర్రం మురళీ మోహన్ కృషి చేశారు. రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులకు శిక్షణ అందించడానికి మురళీమోహన్ ను నియమించడం జరిగింది. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల మాక్ అసెంబ్లీ లో ప్రొటెం స్పీకర్, స్పీకర్, మంత్రి మండలి, ప్రతిపక్షం మరియు మార్షల్ లు ఏ విధంగా శాసనసభ కార్యక్రమాలను ఎలా నిర్వహించాలి, ఏ విధంగా చర్చ నిర్వహించాలి, బిల్లు ప్రవేశపెట్టే విధానం తదితర అంశాలపై వారికి తర్ఫీదు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు మాక్ అసెంబ్లీని విజయ వంతంగా నిర్వహించినందుకు సహకరించినందుకుగాను విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ అభినందించడం జరిగింది. రాష్ట్రస్థాయి కార్యక్రమానికి శిక్షణ ఇచ్చినందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరు ప్రధానోపా ధ్యాయులు అరుణకుమారి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కుటుంబరావు, ఆశాలత, శైలజ, కిషోర్, విజయలక్ష్మీ, బేబీ తదితర ఉపాధ్యయులు మురళీమోహన్ ను అభినందించారు.

## టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడి కుమారుడి మృతి



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య కుమారుడు కిషోర్ యాదవ్ మృతి చెందారు. మండలంలోని తిరగలదిన్నె గ్రామానికి చెందిన మల్లె బోయిన బాల బ్రహ్మయ్య కుమారుడు కిషోర్ యాదవ్ 30 ఏళ్ల వయసులో గుండెపోటుతో గురువారం ఆకస్మికంగా కన్నుమూసిన యువ నాయకుడు కిషోర్ యాదవ్ మరణవార్త స్థానిక టిడిపి వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. సేవాభావం, ప్రజలతో సన్నిహితత్వం, పార్టీ పట్ల నిబద్ధత వంటి విలువలతో అందరి హృదయాల్లో స్థానం సంపాదించిన కిషోర్ మృతి తట్టుకోలేనిదని కార్యకర్తలు కన్నీటి పర్యంతమవుతున్నారు. కిషోర్ లాంటి మంచితనమున్న యువ నాయకుడిని మేము కోల్పోయాం. ఇది మా వ్యక్తిగత నష్టం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మా మిత్రుడు, మా శ్రేయోభిలాషి అయిన మల్లెబోయిన కుటుంబానికి జరిగిన ఈ విషాదాన్ని మేము నమ్మలేకపోతున్నాం. కిషోర్ అందరితో మెలిగిన తీరు, సేవా భావం, పార్టీ నిబద్ధత ఇవన్నీ మరువలేనివి అన్నారు. బాల బ్రహ్మయ్య కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## 'రైతన్న మీ కోసం'లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జిల్లాలపాడు గ్రామంలో గురువారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులుకు ఇచ్చిన మాట ప్రకారం రైతు సుఖీభవ రెండు విడతలు రూ.14వేలు వేసిన ఘనత ఆయనకే సాధ్యమని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులు అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సాగును లాభసాటిగా చేసేందుకు రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారి, స్థానిక ఎస్సై కృష్ణ పావని, తాసిల్దారు వాసు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌కు పిఈటి శ్రావణి ఎంపిక

వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ పి ఈ టి జరుబుల శ్రావణి రాజస్థాన్‌లో జరుగనున్న ఐదవ ఖేలో ఇండి యా యూనివర్సిటీ గేమ్స్‌లో కబడ్డి పోటీలకు టెక్నికల్ అఫీషియల్‌గా ఎంపికయ్యారు. డిసెంబర్ 1 నుంచి 5 వరకు బికనీర్‌లో జరిగే ఈ పోటీల వివరాలను పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఉమ్మిటి వేణుగోపాలరావు తెలి పారు. సిబ్బంది, విద్యార్థులు శ్రావణికి అభినందనలు తెలిపారు.

## నేడు 'రైతన్న-మీకోసం' హాజీపురంలో ఎమ్మెల్యే ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో రైతన్న మీకోసం ప్రోగ్రాం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పోగ్రామ్ శుక్రవారం జరుగునని ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఒక నరసింహారెడ్డి కనుక మండలంలోని కెఎస్ఎస్ సభ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ కన్వీనర్ యూనిట్ కన్వీనర్ కస్టర్ కన్వీనర్, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి హెూదాల్లో మహిళా సంఘం నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మధ్యాహ్నం 12:30 ని.లకు హాజీపురం గ్రామానికి రావలసిందిగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

# మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ -**






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్‌యాదవ్ చెప్పారు. గురువారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు వచ్చిన పురోగతిని సమీక్షించారు. జిల్లాలోని పరిస్థితిని కలెక్టర్ పి.రాజాబాబు వివరించారు. ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తయిందని, వాటిని సిస్టంలో ఆన్లైన్ చేయాల్సి ఉందన్నారు. ఈనెలాఖరులోగా ఈ ప్రక్రియను కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసును కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, జాన్సన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఎరిక్షన్‌బాబు శంకుస్థాపన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని గంటవానిపల్లె గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, గంటవాని పల్లె గ్రామ సర్పంచ్ యక్కంటి రమాదేవి, వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పకుండా సూపర్ సిక్స్ పథకాలను నెరవేస్తున్నారని అన్నారు. గంటవాని పల్లె గ్రామపంచాయతీ కార్యాలయానికి కూటమీ ప్రభుత్వము నిధులు మంజూరు చేశారని అన్నారు. పంచాయితీ కార్యాలయానికి శంకుస్థాపన చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టిడిపి అధ్యక్షుడు షేక్ మాబు, బట్టు సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, దోర్నాల మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు కేతి వెంకట మురళి, దొడ్డ శేషాద్రి, వల్లభనేని కాశయ్య, దేసు నాగేంద్ర బాబు. ఎంపీడీఓ ప్రసూనాదేవి, పంచాయతీ రాజ్ డి.ఇ.ప్రసాద్ రావు, చంటి, బిజెపి నాయకులు తోట పవన్ (డీలర్), సింగంశెట్టి కోటేశ్వరరావు, జనసేన నీటి సంఘం అధ్యక్షులు, తోట వెంకటేశ్వర్లు (కృష్ణ), టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన మైనంపాడు విద్యార్థులకు అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22, 23, 24 తేదీల్లో తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడు విద్యార్థి గిరి వర్ధన్ ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22, 23, 24 తేదీలలో అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన అండర్ 19 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన హై స్కూల్ ప్లస్ మైనంపాడు విద్యార్థి తన్నీరు సాయి, శ్రీవాణి ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వీరిద్దరూ త్వరలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎల్ నరసింహారావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారుల్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి. శ్రీనివాసరావు, తిరుమలశెట్టి రవికుమార్‌ను ప్రత్యేకంగా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుడు ఓ.హనుమచారి పాల్గొన్నారు.

## తురకపాలెంలో 'రైతన్న - మీకోసం'




తాళ్లూరు, మేజర్‌న్యూస్:పాడిరైతులకు అండ పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి, గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు నీటి తొట్టెల నిర్మాణం, వసతి గ్రహాలు (గో కులాలు) పశుగ్రాసాల పెంపకం, పశు దాన, ఆరోగ్య పరిరక్ష అన్ని రకాల టీకాలు అందజేయడం జరుగుతుందని, డాక్టర్ ప్రతాప్ రెడ్డి, మండల వ్యవసాయఅధికారి బి.ప్రసాదరావు తెలిపారు. తురకపాలెం ఆర్. యస్. కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డిసర్పంచ్ చంద్రగిరిగురువారెడ్డి పాల్గొన్నారు.



## పంగులూరులో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

పంగులూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన బాల బాలికలకు రన్నింగ్ మ్యూజికల్ చైర్స్, హై జంప్, లాంగ్ జంప్, జావిలిన్త్రో, డిస్కో త్రో తదితర ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు రావి శ్రీనివాస్‌రావు, స్పెషల్ ఎడ్యుకేటర్ దామరాజు భాస్కర మూర్తి, ఐఇఆర్పీలు యోహాన్, అరుణ పాల్గొన్నారు.

## అండర్-14 ఎస్‌జిఎఫ్‌కు ఆశాశ్రీ ఎంపిక




ఒంగోలు, మేజర్‌న్యూస్: మచిలీపట్నంలో నిన్న నిర్వహించిన అండర్-14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ సెలెక్షన్ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఐదుగురిని రాబోయే ఎస్‌జిఎఫ్ నేషనల్స్‌కు ఎంపిక చేశారు. ఈ ఐదుగురిలో ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన దండు ఆశా శ్రీ (తండ్రి దండు శ్రీనివాసరావు) నేషనల్స్ కు ఎంపిక కావడం విశేషం. ఆశా శ్రీ సంతనూతలపాడు గవర్నమెంట్ హై స్కూల్ తరఫున స్టేట్ సెలెక్షన్స్‌లో పాల్గొని మెరుగైన ప్రతిభ ప్రదర్శించింది. ఆమె రాబోయే నెల 17వ తేదీ నుండి మధ్యప్రదేశ్‌లో జరగబోయే ఎస్‌జిఎఫ్ నేషనల్ అండర్-14 స్కూల్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించనుంది. ప్రకాశం జిల్లాకు ఇది ఒక గర్వకారణమని ఆశా శ్రీ దేశస్థాయిలో మరింత ఉన్నతస్థాయిలో వెలుగొందాలని ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పంగులూరు హైస్కూలు విద్యార్థికి స్థానం



పంగులూరు, మేజర్‌న్యూస్: ఉత్తరప్రదేశ్లోని అయోధ్య లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టులో పంగులూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థి పేరం వెంకటేశ్వర్లు స్థానం సంపాదించాడని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమేపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 22,23,24 తేదీల్లో జరిగిన ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ అండర్ 17 బాలుర ఖో ఖో పోటీలు కాకినాడ లో ఘనంగా జరిగాయి. రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల్లో ప్రకాశం జిల్లా బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించారు అందులో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ పంగులూరు విద్యార్థి పేరం వెంకటేశ్వర్లు మన ఉమ్మడి ప్రకాశం జిల్లా తరఫున ఆ జట్టులో అత్యంత ప్రతిభ కనబరిచి జట్టు ప్రథమ స్థానం సాధించడానికి కృషి చేశాడు. ఈ విజయానికి జిల్లా పరిషత్ హైస్కూల్ పిడి మేక హరిబాబుని క్రీడాకారుడు పేరం వెంకటేశ్వరుని అధ్యాపక బృందం , గ్రామ పెద్దలు అభినందించారు.

## దివ్యంగుడికి వీల్‌చైర్ పంపిణీ



పొదిలి, మేజర్‌న్యూస్:టిడిపి యువ నాయకులు డాక్టర్ స్వర్ణప్రీతం కృష్ణ మానవత్వం చాటుకున్నారు. ప్రకాష్‌నగర్‌లో నివసిస్తున్న దేరంగుల విజయ్ కుమార్ వీల్ చైర్ లేక ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న ప్రీతం నేనున్నానంటూ ముందుకు వచ్చారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వీధిలోని గీతా నర్సింగ్ హోమ్ లో దివ్యాంగుడికి ఉచితంగా వీల్ చైర్‌ను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దివ్యాంగుడికి వీల్ చైర్ అందించి దాతృత్వం చాటుకున్న డాక్టర్ స్వర్ణ ప్రీతం కృష్ణను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## నల్లగండ్లలో ఘనంగా సెమీ క్రిస్మస్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని నల్లగండ్ల గ్రామంలో బత్తుల నాగార్జున రెడ్డి (యూఎస్ఏ) ఆశీస్సులతో నల్లగండ్ల యువత ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు అత్యంత వైభవంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ బాలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నల్లగండ్ల యువతఅందరూ కలిసి కష్టపడి పనిచేసి విజయవంతం చేశారు.

సూర్య www.suryaa.com





## ఉచిత మెగా మెడికల్ క్యాంప్

### రక్తదాన శిబిరంలో 27 మంది యువకులు రక్తదానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జి.యన్.యమ్.ఎస్ రమేష్ నాయక్ కుమార్తె ఆద్విక చౌహాన్ పుట్టినరోజు సందర్భంగా చీమకుర్తి మండలంలోని మర్రిచెట్ల పాలెం గ్రామంలో శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపు, శ్రీ బాలాజీ క్లినిక్ వారి ఆధ్వర్యంలో రెడ్ డ్రాప్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ పర్యవేక్షణలో మెగాబ్లడ్ క్యాంపు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీబాలాజీ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ఒంగోలు,డాక్టర్ బి బాలాజీనాయక్, డాక్టర్ బి.ఆర్ కిరణ్మయి పాల్గొని తమ చేతుల మీదుగా మెగాబ్లడ్ క్యాంపు శిబిరాన్ని,మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు. మెగా బ్లడ్ క్యాంప్ శిబిరం లో మొత్తం 27 మంది యువకులు రక్తదానం చేశారు. 100 మంది రోగులు (పేషెంట్స్)కు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ డ్రాప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇస్తర్ల శంకర్,దళిత సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపాలెం యలమందబాబు, తోపురి రాకేష్, తోపురి నిహిత, యాచవరపు సురేష్,రాజు, జంగ్రాజు పల్లి ఇజ్రాయిల్,ఎన్. నాగార్జున, ఏసుబాబు, షేక్ మస్తాన్, వేము దుర్గాప్రసాద్, బుజ్జి, షేక్ షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

## మండల యుటిఎఫ్ అధ్యక్షునిగా రవిచంద్రబాబు




పంగులూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సర్వసభ్యసమావేశం పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి ఉప్పల చెంచయ్య, పూనాటి హరిబాబు ఎన్నికల అధికారిగా యూటీఎఫ్ బాపట్ల జిల్లా కార్యదర్శి పాలపర్తి రామాంజనేయులు, బాపట్ల జిల్లాఆడిట్ కమిటీ సభ్యులైన జగన్నాథం బాబురావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పంగులూరు మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని న్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా జె.కోటేశ్వర నాయక్ అధ్యక్షులుగా బి రవిచంద్రబాబు సహాధ్యక్షులుగా బి సుబ్బారావుశ, బి మేరీ శ్యామల, ప్రధాన కార్యదర్శిగా దామా రామాంజనేయులు, కోశాధికారిగా షేక్ ఫిరోజ్ సాహెబ్, కోర్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. జిల్లాకౌన్సిలర్స్‌గా కే.సాయి సత్యనారాయణ, ఎస్విడి ప్రసాద్, ఎస్ ఎల్ ఎన్ సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్స్‌గా శ్రీ కే సాయి సత్యనారాయణ, ఎస్విడి ప్రసాద్, ఎస్ ఎల్ ఎన్ సత్యనారాయణ, ఎం రమాదేవి, రావి శ్రీనివాసరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రోటరీ క్లబ్ మండల స్థాయి క్విజ్ విజేత రేణంగివరం హైస్కూల్ విద్యార్థులు



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కోటపాడు జడ్పీ హైస్కూల్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో మండల స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో రేణంగి వరం జడ్పీ హైస్కూల్ కు చెందిన ప్రథమ బహుమతి సాధించింది. ద్వితీయ బహుమతి కొండ మంజులూరు హైస్కూల్, తృతీయ బహుమతి కోటపాడు హైస్కూల్ విద్యార్థులు సాధించారు. బహుమతులను సర్టిఫికెట్ లను విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షులు బత్తుల వీరనారాయణ, ప్రధాన కార్యదర్శి రాయిని రామారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ గరిమిడి జగన్మోహన్ రావు , పేర్ని వీరనారాయణ, తాటి చిన సుబ్బారావు, అజిత్‌కుమార్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ, కోటపాడు హెచ్ఎం వి.వేణుబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలలతో జీవితం నాశనం




రేపల్లె మేజర్‌న్యూస్: మత్తు పదార్థాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని వాటికి ప్రతి విద్యార్థి దూరంగా ఉండాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దివ్య తేజోమూర్తి సూచించారు గురువారం ఏబీఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన బేతపూడి పంచాయతీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటి ఇంటికీ వెళ్లి వ్యసనాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య తేజో మూర్తి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు డ్రగ్స్ మాదకద్రవ్యాల వినియోగం దుష్పరిణామాలు వాటి నుండి దూరంగా ఉండే విధానాలు వివరించారు. మత్తుపదార్థాలవల్ల సమాజంలో ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని అవి అన్ని నిత్యం పేపర్ల ద్వారా టీవీల ద్వారా సోషల్ మీడియా ద్వారా తెలుసుకుంటున్నాం కనుక వాటి యొక్క ప్రభావం మన పైన రాకుండా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.మత్తు పదార్థాలకు బానిసలు అయితే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని అలాంటి మత్తుపదార్థాలను మన దరిదాపుల్లో కూడా రానీకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎమ్. దాసు మాట్లాడుతూ గ్రామాలలో నిత్యం పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారని అలాంటివారు మత్తు పదార్థాలు అలవాటు పడితే పని చేసే శక్తి ఉండదని తద్వారా కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వ్యవస్థ కీలక పాత్ర



రేపల్లె మేజర్‌న్యూస్: గ్రామీణ స్థాయిలో పిల్లలకు మెరుగైన పోషణ, ప్రీ-స్కూల్ విద్య, గర్భిణీ-పాలింత తల్లులకు సేవలందించడంలో అంగన్‌వాడి వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం సందర్భంగా అప్‌గ్రేడ్ అయిన 9మంది అంగన్‌వాడి కార్యకర్తలకు పోస్టింగ్ ఆర్డర్లను తెలుగు దేశం పార్టీ నాయకుడు అనగాని శివ ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఈ 9 మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయడం ప్రజల ఆరోగ్యం, అభివృద్ధికి పెద్ద అడుగు వేస్తుందని తెలిపారు.సి డి పి ఓ సుచిత్ర మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఐసిడిఎస్ విభాగం పరిధిలో అంగన్‌వాడి సేవల నాణ్యతను పెంచే లక్ష్యంతో రేపల్లె ప్రాజెక్ట్‌లో 7 మినీ అంగన్‌వాడి కేంద్రాలు, పల్లపట్ల ప్రాజెక్ట్‌లో 2 మినీ కేంద్రాలు %-% మొత్తం 9 మినీ ఏ డబ్ల్యు సి లను మెయిన్ అంగన్‌వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా రేపల్లె పల్లపట్ల ప్రాజెక్టుల్లో నుండి ఇద్దరు అంగన్‌వాడి కార్యకర్తలకు ప్రీస్కూల్ కిట్స్‌ను అందచేశారు.ఈ ప్రీస్కూల్ కిట్స్ ద్వారా పాఠశాల సామగ్రి, లర్నింగ్ కార్నర్స్ మెరుగవుతాయని చిన్నారుల అభ్యాసం ఆకర్షణీయంగా మారుతుందన్నారు. ఐసిడిఎస్ సేవలు గ్రామస్థాయిలో మరింత బలోపేతమవుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడాకారుల శిక్షణ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖో ఖో అండర్ 14 బాలురు, బాలికల క్రీడాకారుల శిక్షణ గురువారంతో ముగిసింది. అనకాపల్లి జిల్లాలోని లంకపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగబోయే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే ప్రకాశం జిల్లా ప్లేయర్స్ శిక్షణా శిబిరం ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ముగిసింది.ఈ శిక్షణా శిబిరానికి ముండ్లమూరు గ్రామ పెద్దలు, ప్రజలు, ముండ్లమూరు మండలం అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాలల సిబ్బంది, ముండ్లమూరు జడ్పీ హై స్కూల్ సిబ్బంది ,గ్రామ సర్పంచి మేదరమెట్ల నారాయణమ్మ, స్కూల్ చైర్మన్ చుక్క శేషయ్య సహాయసహకారం తో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని స్కూల్ హెడ్ మాస్టర్ ఎల్.మాధవి లతా తెలిపారు. అదే విధంగా ముండ్లమూరు హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న వరగాని రాజేష్ కూడా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నాడని అని పిడి ఇంతా సోమ శేఖర్‌రెడ్డి చెప్పారు.



## ఎన్ఎస్‌కేసీ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

### రూ.2 లక్షలు విలువైన కిటికీలు, బీరువాలు మున్సిపల్ పాఠశాలకు అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ తరఫున ఒంగోలు అగ్రహారంలో గల మున్సిపల్ హై స్కూల్ కి రూ. రెండు లక్షల విలువగల పది కిటికీలు, రెండు బీరువాలు అందజేశారు. గతంలో హై స్కూల్‌లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సెల్స్ కో కన్వీనర్, వికసిత భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తిని కిటికీలు, బీరువాలు కావాలని కోరగా ఆయన అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని వాటిని పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసరావు, జిల్లా ఉపఅధ్యక్షులు రాయపాటి అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమర సింహం, మహిళా నాయకురాలు తీగల సత్యవతి, 5వ మండల అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ, 1వ మండల కన్వీనర్ కొప్పురి సతీష్, జిల్లా బీజేపీ మహిళా నాయకురాలు లక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్‌రావు, 3వ మండల కన్వీనర్ ఊటుకూరి మహేష్, మాజీ మండల అధ్యక్షులు గుర్రం రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## నయీచేతన జెండర్ అవగాహన ర్యాలీ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు గురించి నయీచేతన జెండర్ కార్యక్రమం సందర్భంగా గురువారం వెలుగు సిబ్బంది, గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వెలుగు కార్యాలయం నుండి ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించి అనంతరం పలువురు మాట్లాడుతూ డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ఉపాధి అవకాశాలు కల్పించినట్లు గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు పొదుపు మహిళలకు వివరించి ఆర్థికాభివృద్ధి చెందేలా అవగాహన కల్పించాలని ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు డిపియం రజనీకాంత్, ఎపియం యం.లక్ష్మీనారాయణ, వెలుగు సిబ్బంది నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, డ్వాక్రా మహిళలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతలు అరెస్ట్




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలో గంజాయి అమ్ముతూ పట్టుబడిన వ్యక్తులను అరెస్ట్ చేసిన సంఘటన పెద్ద దోర్నాల మండలంలోని బోడె నాయక్ తాండ వద్ద వారిని గురువారం అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్పీ ఆదేశాల మేరకు, ఎర్రగొండపాలెం సిఐ అజయ్‌కుమార్, దోర్నాల ఎస్ఐ వి.మహేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిర్యాదుదారుడికి రాబడిన సమాచారం మేరకుపై అధికారుల ఆదేశాల మేరకు అక్రమంగా గంజాయి కలిగి ఉన్నట్లు సమాచారం రాగా, దోర్నాల ఎస్ఐ వి.మహేష్ తన సిబ్బందితో కలిసి బోడె నాయక్ తాండ వద్ద కువెళ్లగా అక్కడ ముగ్గురు వ్యక్తులు నిలబడి ఉండి పోలీసు వారిని చూసి అడవిలోకి పారిపోతుండగా దోర్నాల ఎస్ఐ. తమ సిబ్బందితో కలిసి వారిని దోర్నాల తాసిల్దార్ వారి సమక్షంలో బ్యాగులు తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు, దానిని తూకం వేయగా కేజీన్నర ఉన్నట్లు తాసిల్దార్ సమక్షంలో సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకు న్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండలానికి చెందిన పి.శీను గంటవాని పల్లె గ్రామానికి చెందిన సిహెచ్.సురేష్‌లు అల్లూరి సీతా రామరాజు జిల్లా అరకు నుండి గంజాయిని సచ్చి ఈ ప్రాంతంలో విక్రయించే వారు. ఈ క్రమంలోనే సుమారు 1500 గ్రాముల గంజాయిని తెచ్చి శ్రీశైలం వెళ్లే సాధువులకు విక్రయించేందుకు బోడె నాయక్ తాండ వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. తాసిల్దార్ సమక్షంలో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ముద్దాయిలను మార్కాపురం కోర్టుకు తరలిస్తున్నట్లు సిఐ తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 28 నవంబర్ 2025



# మార్కాపురం జిల్లా ప్రకటనపై టిడిపి సంబరాలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన స్థానిక బస్టాండ్ సెంటర్‌లో, మార్కాపురం జిల్లా ఏర్పాటు సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చిత్రపటానికిపాలాభికం చేసి, మార్కాపురం జిల్లా సాధనలో కృషి చేసిన ముఖ్యమంత్రికి, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌కి స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నాయకులు మార్కాపురం జిల్లా ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. జిల్లా కేంద్రంగా మారడం వలన ప్రాంత అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు, ప్రాధాన్యత పెరుగుతాయి. ఈ కార్యక్రమం లోతర్లుపాడు మండల టీడీపీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జడ్పిటీసి రావి బాషాపతి రెడ్డి, మాజీ సొసైటిచైర్మన్, వెలుగొండారెడ్డి, తర్లుపాడు మండల సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, పుచ్చమతల గోపీనాథ్ చౌదరి, ఈర్ల వెంకటయ్య, తర్లుపాడు గ్రామ అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య, టీడీపీ సీనియర్ నాయకులు నంబుల లక్ష్మయ్య, కాళంగి శ్రీనివాసులు, గోసు వెంకటేశ్వర్లు, కందుల చిట్టిబాబు, గుర్రపుశాల నరసింహ, రోసప్పనా యుడు, వెన్నా వెంకటరెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు నంద్యాల కాశయ్య, బొంబాయి వలి, క్లస్టర్ ఇంచార్జీ మేకల వెంకట్, ఐటిడిపి అధ్యక్షులు డి.శ్యామ్, ప్రతాప్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## షాదీఖానా నూతన కమిటీని నియమించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న షాదీఖానా నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు ఆదరయ్యరూ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేసిన మాట్లాడుతూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడాలని అందర్నీ కలుపుకొని ముందుకెళ్లాలని ఎలాంటి వివాదాలు లేకుండా అసోసియేషన్ నాడుపాలని కోరారు. అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ రషీద్, సెక్రెటరీగా సయ్యద్ ఆజాద్, మెంబర్స్ షేక్ సిరాజ్, షేక్ గఫర్ సయ్యద్ షమీం పఠాన్ షాహిన నూతన కమిటీగా ఎన్నికయ్యారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ, బాపట్ల జిల్లా అధ్యక్షులు పట్టాన్ అహ్మద్ బాషా, నియోజకవర్గ అధ్యక్షులు మాజీ ఖాన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సుభాని కర్లపాలెం మండలం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు కోటమి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.



## 'నవ్య టెక్నో సర్వీసెస్' ప్రారంభం

వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం రైల్వే స్టేషన్ రోడ్డులో నవ్య టెక్నో సర్వీసెస్ కొత్త కేబుల్ అండ్ ంటర్నెట్ సెంటర్ గురువారం ప్రారంభమైంది. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన కేబుల్ ప్రసారాలు, వేగవంతమైన ఇంటర్నెట్ అందించేందుకు ఈ సెంటర్ కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ఆమంచి అభిమానులు, వ్యాపారవేత్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాలర్ల ఇళ్ళు తొలగిస్తే ఉద్యమం చేపడతాం: సిపిఎం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: సూర్య లంక సముద్రానికి అత్యంత దగ్గర్లో కడలిని నమ్ముకుని జీవనం సాగించే మత్స్యకారుల నివాసాలు ఉంటున్న మత్స్యకారుల ఇళ్లను తొలగించాలంటూ ఇచ్చిన నోటీసులోని వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గంగయ్య డిమాండ్ చేశారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా చేపల వేట సాగిస్తూ పొట్ట పోసుకొని జీవనం సాగిస్తూ ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న సుమారు 35 కుటుంబాలకు చెందిన ఇళ్ళను ఒక్కసారిగా తొలగించమని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఏ రోజుకా రోజు కూలి పని, చేపల వేట చేసుకొని పూట కడుపునే మత్స్యకా రులపై ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇళ్ళు ఖాళీ చేయాలని ఒత్తిడి తేవటం సరైన పద్ధతి కాదన్నారు. సూర్య లంక అభివృద్ధి పేరుతో వీరిని అక్కడినుండి తొలగించే అంశాన్ని పునరాలో చించాలన్నారు. ఇళ్లను సందర్శించిన వారిలో పార్టీ నాయకులు కృష్ణ మోహన్, కె. శరత్ పాల్గొన్నారు.



## మినీ అంగన్వాడీని మెయిన్ అంగన్వాడి సెంటర్స్‌గా మార్పు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మినీ అంగన్వాడి సెంటర్స్‌ను మెయిన్ అంగన్వాడి సెంటర్స్ గా మార్పు చేస్తూ మినీ అంగన్వాడి కార్యకర్తలైనటువంటి నలుగురికి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా మార్పు చేసిన ఉత్తర్వులను ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు., అంగన్వాడి సెంటర్లకు సరఫరా అయినటువంటి ఫ్రీ స్కూల్ కిట్స్ ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా ఇప్పించటం జరిగింది. మచ్చ వారి పాలెం,సత్యవతి పేట, రజక పేట ,హాస్పిటల్ ఏరియా వారికి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.

## పుష్పాలంకరణ వేడుకల్లో దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ ప్రముఖ దంత వైద్య నిపుణులు నెల్లూరి రవిబాబు, సుభద్ర దంపతుల కుమార్తె మానస పుష్పాలంకరణ వేడుకలో కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని అక్షింతలతో ఆశీర్వదించారు. పట్టణంలోని సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో గురువారం నెల్లూరి రవిబాబు కుమార్తె పుష్పాలంకరణ వేడుకల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ బిడ్డ జీవితంలో జ్ఞాన శోభ పుష్పాలాంటిది అవ్వాలన్నారు. మరెన్నో విజయాలు శుభాలు కుటుంబానికి తీసుకురావాలి అని దీవించారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని మానసను ఆశీర్వదించారు. టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, తిరివీధి జనార్ధన్ రావు,కొండిశెట్టి వెంకటరమణయ్య, బండ్ల నారాయణ, ఖాజా రహమతుల్లా, ఫత్తు మస్తాన్, డివీ పాలెం హజరత్, గద్దె సుధాకర్, ఎన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొని మానసను అక్షింతలతో ఆశీర్వదించారు.



## సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలంలోని కడవకుదురు, గొనసపూడి గ్రామాల్లో వరి నారు మడుల పరిశీలనకు బాపట్ల కీటక శాస్త్రవేత్త కామాక్షి, మండల వ్యవసాయ అధికారి ఆర్. చంద్రశేఖర్, సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారితో కలిసి గురువారం పర్యటించారు. రైతులతో మాట్లాడిన కామాక్షి, నారు మడుల్లో పొగాకు లద్దె పురుగు తీవ్రంగా విలయం సృష్టిస్తోందని తెలిపారు. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ లేదా రీమాన్, ఇండాక్సికార్బ్ మందులను నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు తక్కువ ధరకు ధాన్యం అమ్మవద్దు



రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులందరూ బయట తక్కువ ధరకు ధాన్యం అమ్మవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు సూచించారు. గురువారం మండలంలోని పేటేరు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ రైతులకు మండ లంలో ఎనిమిది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ధాన్యం మధ్యవర్తులకు కాకుండా ప్రభుత్వానికి అమ్ముకోవాలని సూచించారు. తేమ 17 శాతం ఉన్నట్లయితే గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాకు 2,389 రూపాయలు ఫైన్ క్వాలిటీ ధాన్యానికి క్వింటాకు 2,369 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు. రైతులందరూ బయట తక్కువ ధరకు అమ్మవద్దని వ్యవసాయ శాఖ ద్వారా ధాన్యం అమ్ముకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఒక రైతుకు సంబంధించిన 80 క్వింటాళ్ల ధాన్యాన్ని రైస్ మిల్లు కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు రాయల్ బాబు, టి ఏ , డి ఈ ఓ రైతులు పాల్గొన్నారు.

## శివాలయం రాజగోపురం నిర్మాణపూజ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని అతిపురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీకామాక్షి సమేత చంద్రమౌ ళీశ్వరస్వామి దేవస్థానం రాజగోపురం నిర్మాణపనులను గురువారం ప్రత్యేక పూజలు చేసి పునఃనిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు, పలువురు స్థానికులు ఉదయం గణేష్ పూజ, రాజగోపురం నిర్మాణ ప్రతిష్ఠ యంత్రానికి అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం నిర్ణీత శుభముహూర్త సమయంలో యంత్రప్రతిష్ఠ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం దేవస్థానంలో ప్రత్యేక పూజలుచేసి హారతులు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాములపాటి నరసయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధి హేమసుందరం, ఇండ్ల వెంకటసత్యం, నాయుడు నారాయణ, తోట వెంకటేశ్వర్లు, రాయిని వెంకటేశ్వర్లు, ఆర్.వి.జి.రామారావు, సుబ్బారావు, సుబ్బారెడ్డి, శివ, హరి,పలువురు స్థానికులు పాల్గొన్నారు.




## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెం గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో పాస్టర్ నాని జాన్ అధ్యక్షతన జరిగింది. స్థానిక సంఘస్తులు మధురమైన మధురమైన ప్రార్థన గీతాలను ఆలపించారు. చిన్నారులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాస్టర్ కిశోర్, శ్రీనివాస్ డేవిడ్ సెమీ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరు ప్రేమా,జాలి దయ, జీవించాలన్నారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. సంఘస్తులు సంఘ పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఆడిటోరియం నిర్మాణానికి భూమి పూజ




కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఆడిటోరియం నిర్మా ణానికి తన సొంత నిధులతో ఏర్పాటు చేయడానికి గతంలో పాఠశాల విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి పోలినేని లక్ష్మయ్య ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఆడిటోరియం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు మిట్టపాలెం గ్రామానికి చెందిన కొల్లూరి శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు బి.కోటిరెడ్డి, పాఠశాల సిబ్బంది యల్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మ న్నేటికోట గ్రామంలో గొత్తుల ఆదినారాయణ కుమారుడు వెంకట్రావు లావణ్యల వివాహ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను బుధవారం రాత్రి ఆశీర్వదించారు.









## శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల


ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గురువారం నగరంలో పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని బచ్చుల బాలయ్య ఫంక్షన్ హాల్ నందు జంజూరు దయానంద కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పేర్నమిట్టలో బుట్టి కోటేశ్వరరావు కుమారుని వివాహ కార్యక్రమంలో నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం పేర్నమిట్ట పాలకేంద్రంలో సికె టైల్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పార్టీ నేతలు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య నిశ్చితార్థ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆశీర్వదించారు.





## ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ

**మొదటి పేజీ తరువాయి** అందకపోవడంతో స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించి సమస్యను పరిష్కరించినట్లు వెల్లడించారు. మొదటి విడత రూ.5 వేలు అందని రైతులకు రెండో విడత రూ.5 వేలు కలిపి జమ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రెండవ విడతలోనూ నిధులు జమకాని కొంత మంది ఇనాం రైతుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# నల్లబర్లీ పొగాకు రైతుల ఖాతాల్లో రూ. 50 కోట్లు జమ

### సీఎం, ఆర్థిక, వ్యవసాయ మంత్రులకు ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు

పర్చూరు, మేజర్‌న్యూస్: ఆరుగాలం శ్రమించి పండించిన బర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్న సమయంలో, రైతాంగానికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టి వారికి భరోసా ఇచ్చింది. బర్లీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తుగా రూ. 250 కోట్లు కేటాయించింది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన పొగాకు విలువను విడతలవారీగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. అయితే గత మూడు నెలలుగా కొంతమంది రైతులకు నగదు జమ కాక పెండింగ్‌లో ఉండడంతో, ఈ అంశాన్ని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇటీవల ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి రైతులకు పెండింగ్‌లో ఉన్న రూ. 50 కోట్లు విడుదల చేశారు. ఈ నిధులు రైతుల ఖాతాల్లో జమ



అయ్యాయి. రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పెండింగ్ బకాయిలను విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులకు రైతాంగ తరపున ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కస్టమర్లు మెచ్చేలా ధరణి ఇన్‌ఫ్రా అద్భుత నిర్మాణాలు

### - ఒంగోలులో శ్రీవెంకటేశ్వర హోమ్స్ నూతన భవన నిర్మాణ భూమిపూజలో ఎమ్మెల్యే దామచర్ల -

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ధరణి ఇన్‌ఫ్రా వారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర హెూమ్స్ నూతన నిర్మాణానికి గురువారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ చేతులమీదుగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి ఇన్ఫ్రా వారు ఇప్పటివరకు చేపట్టిన ప్రాజెక్టులన్ని సూపర్ సక్సెస్ అయ్యాయని, అంతకుమించి శ్రీవెంకటేశ్వర హెూమ్స్ ప్రాజెక్ట్ నిర్మిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ధరణి ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో ఇప్పటి వరకు నిర్మించిన పలు ప్రాజెక్టులు ఇప్పటి వరకు నిర్మించిన పలు ప్రాజెక్టులు మంచి వాతావరణంలో నిర్మించి




కస్టమర్లకు అందించారు. అదేవిధంగా ఇప్పుడు స్థానిక మంగమ్మ కాలేజ్ వెనుక వైపు వెంకటేశ్వర నగర్‌లో శ్రీవెంకటేశ్వర హెూమ్స్‌లో వెంకటాద్రి, గరుడాద్రి, నారాయణద్రి, అంజనాద్రి లాంటి నాలుగు బ్లాకులు ఏర్పాటుచేసి ప్రతి ప్లాటు భవనాన్ని తూర్పు ముఖ ద్వారంతో నూరు శాతం వాస్తుతో నిర్మాణాన్ని చేపట్టారన్నారు. ఇందులో వస్తున్న 55 ప్లాట్స్ నిర్మాణ దశలోనే వారికి సేలవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈయన వెంట ఓడా చైర్మన్ రియాజ్, జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, కార్పొరేటర్స్, ధరణి ఇన్‌ఫ్రా బిల్డర్స్ మారెళ్ళ వివేకానంద, మారెళ్ళ సుబ్బారావు, గూడా ప్రసాద్ రెడ్డి, భీమవరపు నాగిరెడ్డి, దన్నారపు మస్తాన్ రావు, పలువురు కస్టమర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రియల్ టైం గవర్నెన్స్, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ వసతి గృహాలు, గురుకుల పాఠశాల లకు



ప్రభుత్వం మంజూరు చేసిన కమ్యూనిటీ కాంప్లెక్స్ నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు సంక్షేమ వసతి గృహాలను రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్ల పనితీరును మెరుగు పరచాలని ఆయన అధికారులకు చెప్పారు. అన్నా క్యాంటీన్‌లో పేద ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన చెప్పారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ నాయక్, ఎస్సీ,ఎస్.టి, బీసీ మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మాలో లోతైన విచారణ

**మొదటి పేజీ తరువాయి** కోఆర్డినేటర్స్ వారి బృందం ఆధ్వర్యంలో మెప్మా కార్యాలయంలో విఘ్నేశ్వర మహిళా సమాఖ్య ఆర్‌పి కె. దివ్య శాంతికి కేటాయించిన 36 సంఘాలకు గాను 8 ఎస్టీ (యానాది) సంఘాలను సంఘం వారీగా, సభ్యులను విచారించారు. మీరు రుణం ఎప్పుడు తీసుకున్నారు.. ఎంత మొత్తం తీసుకున్నారు.. ఇప్పటి వరకు ఎంత మొత్తము చెల్లించారని అడిగారు. బ్యాంక్ ఖాతా వివరాలు, తదితర వివరాలను, ప్రతి సంఘ సభ్యురాలి వద్ద నుండి రాతపూర్వకంగా మౌఖిక వివరణలను కమిటీ వారు తీసుకున్నారు. సిపార్సు చేసిన సివో మాధవీలత, సిఎంఎం డిసిహెచ్ కొండయ్యను విచారించారు. ఇంకా కొంతమంది సంఘాల సభ్యులు పనుల నిమిత్తం బయటకు వెళ్ళిన కారణంగా వారి విచారణ పూర్తి కాలేకపోయింది. అందుకు గాను విఘ్నేశ్వర మహిళా సమాఖ్య పరిధిలోని సంఘాలకు టిఈ (బ్యాంకు లింకేజ్) టిఈ (ఐబి), ఒంగోలు సిఎంఎం వారి ఆ ద్వర్యంలో ప్రతి 3 సంఘాలకు ఒక్కో సివోని నియమించి, సంఘ సభ్యుల వారి ఇంటికి వెళ్ళి వారి వద్ద నుండి క్రింది వివరాలు సేకరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. 2022లో విఘ్నేశ్వర మహిళా సమాఖ్య, సంఘ సభ్యులు తీసుకున్న బ్యాంకు రుణాల మొత్తం రుణాలు తీసుకున్న తేదీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత ఖాతా వివరాలు వంటివి. రుణాల సమయంలో జరిగిన ఇతర లావాదేవీలు, పరిస్థితులు, సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందించాల్సిన నివేదికను 4 రోజుల్లోపు ఈ కార్యాలయానికి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. అంతే కాకుండా ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని సంఘాల్లో భోగస్ ఋణాలకు సంభందించిన డేటాను బ్యాంక్, బ్రాంచ్ వారిగా అన్ని బ్యాంక్‌ల నుండి సేకరించుటకు 7 గురుతో ఒక కమిటీని నియమించారు. అన్ని బ్యాంక్‌ల నుండి డేటాను స్వీకరించటం జరుగుతుంది. వచ్చిన డేటాను ఆన్ లైన్ చేసిన సంఘాల డేటాతో పరిశీలించి, ఆన్ లైన్లో లేని గ్రూపుల డేటాను అందులో ఋణం తీసుకున్న సభ్యులను విచారించి వారి ఇచ్చే వివరణ తీసుకొవడం, కమిటీ వారు విచారించన నివేదికను జతపరచి, పూర్తి నివేదికను త్వరలో అందజేయనున్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి** పరిష్కారం కోసం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నిరంతరం కృషి చేశారు. కొంతకాలంగా ఆయన పలుమార్లు అధికారులను, మంత్రులను, ముఖ్యంగా సీఎంను వ్యక్తిగతంగా కలిసి నియోజకవర్గానికి అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఎమ్మెల్యే పట్టుదల, ప్రజల తరఫున చేసిన నిరంతర పోరాటం చివరకు ఫలించింది. గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలను మార్కాపురం డివిజన్‌లోనే కొనసాగించేలా సానుకూలంగా అంగీకరించారు. ఈ నిర్ణయం గిద్దలూరు ప్రజల్లో ఎంతో ఆనందాన్ని, ఉపశమనాన్ని కలిగించింది. ఈ కీలక నిర్ణయం గిద్దలూరు ప్రాంతానికి పరిపాలనా సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా చేరడానికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. గిద్దలూరు ప్రజల హక్కుల కోసం భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 28 నవంబర్ 2025



# అతివేగం వద్దు - నిదానమే హద్దు

బాపట్ల, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఎంతగానో ఉపయోగపడతాయని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు కోళ్లపూడి కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని సూర్యలంక రోడ్డు పై ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ హెచ్చరిక బోర్డును ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ వాహన దారులు నిదానంగా ప్రయాణించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాపట్ల పట్టణం మీదుగా జాతీయ రహదారులు వెళ్లడం ద్వారా సుధీర్ఘ ప్రాంతాల నుంచి అతి వేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి వాహనదారులలో అవగాహన కల్పించడం కోసం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సభ్యుల సహాయ సహకారాలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అతివేగం కారణంగా రహదారులపై ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అతివేగ నియంత్రణ కోసం సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. యువత అతివేగంగా వాహనాలు నడపకుండా అధికారులు తెలిపే సూచనల మేరకు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు కోడి రెక్క రవి, భీమా కోటేశ్వరరావు, నరాలశెట్టి నాగరాజు,పెద్దమళ్ళు శ్రీకాంత్, తన్నీరు గోపి,కొత్త మల్లికార్జునరావు, చామర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండల జడ్పీటీసీ వెంకట పావని ప్రసాద్ ల సహకారంతో చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల కోసం వారి సొంత నిధులతో RO వాటర్ ప్లాంట్ నిర్మించారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలలో గెలిపొందిన విద్యార్థులను అభినందించిన. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల టీడీపీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, రేపల్లె నియోజకవర్గ జనసేన POC మత్తి భాస్కర్, ఎం ఆర్ కె మూర్తి, దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, మల్లాది రామకృష్ణ, సొంటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పూరి గుడిసెల్లో ఉన్న గిరిజన వృద్ధులకు దుప్పట్లును కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇన కొల్లు పోలీసురావు గురువారం పంపిణీ చేశారు. ప్రతినెల పదిమందికి చేయూతనిద్దాంబి చైతన్య పరుద్దాం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. బొంత సామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో ఈ నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు పేర్ల ధనుంజయరావు, గిరిజన నాయకులు ఏకశిర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తినుబండారాలు తింటూ ఫిడ్స్‌తో ఒకరి మృతి




చీరాల, మేజర్‌న్యూస్: తినుబండారాలు తిం టూ ఓ వ్యక్తి ఫిడ్స్ రావడంతో కిందపడి క్షణాల్లో మృతి చెందిన సంఘటన పట్టణంలోని ఎంజిసి క్లాత్ మార్కెట్లో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. వేటపాలెం లోని కూరగాయల మార్కెట్ సమీపంలో నివాసం ఉంటున్న గాత్రం శ్రీను (55) చీరాల ఎంజీసీ మార్కెట్లో రవి టెక్స్‌టైల్స్ షాప్ నంబర్ 268 లో కొత్తగా పనిలో చేరి జీవనం సాగితున్నాడు. అయితే రాత్రి వేళ షాపు మూసే సమయం కావడంతో షట్టర్ వేసి క్లాత్ మార్కెట్ లోని పొద్దుగాల వద్ద తినుబండారాలు తింటూ అరుగుపై కూర్చున్నారు. అయితే ఒక్కసారిగా ఫిడ్స్ రావడంతో నోటి వెంట నురుగు వచ్చి కిందపడి కొట్టుకులాడుతూ ఉండటంతో గమనించిన సానుకులు చేతిలో తాళాలు పెట్టి ఆపే ప్రయత్నం చేశారు. మరొకరు సి పి ఆర్ కూడ చేశారు. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. దింతో పలువురు 108 వాహనానికి సమాచారం అందించగ సంఘటన స్థలానికి వచ్చిన సిబ్బంది వైద్య పరీక్షలు చేసి శ్రీను మృతి చెందినట్లు నిర్ధారించారు. దుకాణ నిర్వాహకులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అయితే అప్పటి వరకు తమ తో ఉన్న మృతుడు శ్రీను ఒక్కసారిగా కళ్ళ ముందు మృతి చెందటంతో తోటి దుకాణదారులందరూ దిగ్భ్రాంతి చెం దారు. సమాచారం అందుకున్న పోలీసులు సం ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిం చారు. మృతుడు అయ్యప్ప మాల ధరించి ఉన్నాడు.



## కొనుగోలు కేంద్రాలలో సేవలందించాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోనీ భట్టిప్రోలు మరియు ఐలవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బాపట్ల జిల్లా పశు సంవర్ధక అధికారి,మండల ప్రత్యేక అధికారి డా. బి.వేణు గోపాల్ గురువారం సందర్శించారు. కొనుగోలు కేంద్రం లో అన్నీ పరికరాల పనితీరును గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందరు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన రైతులందరికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా అమ్ముకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తహశీల్దారు మేకా శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దారు శాంతలక్ష్మి,మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి,వ్యవసాయ మరియు ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధిగ్రస్తులకు వితరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని ఎమ్మెస్సార్ కళ్యాణ మండపం నందు గురువారం జీసస్ క్రైస్ట్ బ్లెస్సింగ్ మినిస్ట్రీ వారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని వివిధ కాలనీల కుష్టు వ్యాధిగ్రస్తులకు విభిన్న ప్రతిభ వంతులకు ట్రాన్స్ జెండర్స్ కు హెచ్ఐవి పేషెంట్లకు, వితంతువులు పేదవారైనా 622 మందికి పాదాభిషేకం నిర్వహించి సన్మానం నిర్వహించి నూతన వస్త్రములను ,నిత్యవసర వస్తువులను జంగారెడ్డిగూడెం చెందిన యాతం నాగేశ్వరరావు అందించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ నేటి సమాజంలోని కుష్టి వ్యాధిగ్రస్తులకు, పేదవారికి పాదాభిషేకం చేసి నూతన వస్త్ర టము టలను నిత్యవసర సరుకు లు అందించిన దాత జంగారెడ్డిగూడెం చెందిన యాతం నాగేశ్వరావు ని మన స్ఫూర్తిగా అభినందించినారు. ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచి పరిణా మమని అని తెలిపారు. బేతనీ కాలనీ అడ్మినిస్ట్రేటర్ జావిద్ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏపీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొలుగోలులో అవకతవకలు ఉండరాదు




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని పల్లెకోన గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దారు ఎమ్ శ్రీనివాసరావు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.లక్ష్మి మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి లు గురువారం పరిశీలించారు. ఈ మేరకు,కొనుగోలు కేంద్రంలోని మాయిశ్చరీ మీటరు పనితీరుని గురించి ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా వ్యవహరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు రైతులకు గిట్టుబాటు ధర కి ప్రభుత్వానికి అమ్ముకోవాలని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరచు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు శాంత లక్ష్మి,వ్యవసాయ, ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది,మాజీ సర్పంచ్ లు రాయన ప్రసాద రావు,మండవ రామకోటేశ్వర రావు,ఎంపీటీసీ దున్నా తిరుపతి బాబు,టీడీపీ పార్టీ నేతలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు వార్డులలో గురువారం మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి పరిశీలించారు. 18వ వార్డు చంద్రకళ పార్కును పరిశీలించి పిల్లలు ఆట వస్తువులు దెబ్బతిన్నట్లుగా గుర్తించిన ఆయన వెంటనే ఇంజనీరింగ్ సిబ్బందిని పిలిచి అత్యవసర ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి పిల్లలు సురక్షితంగా ఉపయోగించుకునేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 11వ అవార్డు విశ్వబ్రాహ్మణ కాల నీ మున్సిపల్ పార్కును సందర్శించి పార్కు సంబంధించి అభివృద్ధి అవసరాల పై పార్కుకు వచ్చిన మహిళలతో నేరుగా అడిగి తెలుసుకున్నారు . అక్కడ ప్రజలు కోరిన సౌకర్యాలను దశలవారీగా అందించేందుకు చర్యలు తీసుకుం టామని పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే దిశగా పౌరపాలక సంఘం పనిచేస్తుందని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ చేవూరి కరుణ పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్, మాదకద్రవ్యాలపై యువతకు అవగాహన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ ప్రముఖ సూచనలు చేశారు. యువత ఏ విధంగానైన డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటివలన శారీరక మానసిక ఆరోగ్యంలో తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తగా ఉండి, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని సూచించారు. దొంగతనాలు, చోరీలు జరగకుండా ప్రతి ఇంటి ముందు, వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లల చేత వాహనాలు నడపనివ్వకూడదని స్పష్టం చేశారు. వాహనాన్ని నడిపే ప్రతి వ్యక్తి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తమ భద్రతను నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. వీరి వెంట ఏ ఎస్ ఐ రామయ్య మరియు సిబ్బంది ఉన్నారు

## గ్రామాలలో ప్రారంభమైన క్రిస్మస్ సందడి




నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాం పట్నం మండల పరిధిలోని గ్రామాలలో క్రిస్మస్ సందడి ప్రారంభమైంది. డిసెంబర్ 25న జరగనున్న క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని గ్రామాల్లో భారీ క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసే పనులు జోరుగా సాగుతున్నాయి. స్టార్లను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరవనంగా అలం కరించడంతో గ్రామాలు పండుగ వెలుగుల్లో మెరిసిపోతున్నాయి. మండలంలోని ప్రజ్ఞం గ్రామంలో స్థానికులు, యువకులు కలిసి అమర్చిన భారీ స్టార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## నాపై కొంతమంది దుష్ప్రచారాలు చేస్తున్నారు: గుండ్రెడ్డి

బాపట్ల మేజర్‌న్యూస్: పట్టణంలో జి ఎస్ ఆర్ బిల్డర్స్ అధినేత గుండ్రెడ్డి శివ పై పనిగట్టుకుని కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని వాపోయారు. గురువారం అతను మాట్లాడుతూ నాపై ఆరోపణలు సరికాదు అని బాపట్ల చేరాల నియోజకవర్గాల్లో ఇసుక రవాణాకు నాకు ఎటువంటి సంబంధం లేదని కొంతమంది పనికొట్టుకొని నాపై తృష్ప్రచారం చేస్తున్నారని నేను ఇసుక రవాణా చేస్తున్నానంటూ మీ దగ్గర ఆధారాలు ఉంటే నా మీద అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని ప్రజలు ఇటువంటి వాదంతులను నమ్మవద్దంటూ నాపై ఎవరైనా దుష్ప్రచారాలు చేస్తే అటువంటి వారిపై నేను కూడా అధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. నా నిజాయితీ ఏంటో అందరికీ తెలుసునని అన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మార్కాపురం జిల్లా ఏర్పాటుపై కృతజ్ఞతలు




తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కోణిదెల పవన్ కళ్యాణ్‌కు, మార్కాపురం జిల్లా చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా ఏర్పాటుకుకృషి చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి,కృతజ్ఞతలు తెలుపుతూ తర్లుపాడు మండల కేంద్రంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, జిల్లా ఏర్పాటు పట్ల తమ సంతోషాన్ని, కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన మండల నాయకులు వెలుగు కాశీరావు, మాట్లాడుతూ మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించడం వలన ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరి ఒదని, ఈ నిర్ణయం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. కూటమి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీచైర్మన్, వెలుగు క్రాంతి కుమార్, మార్కాపురం జనసేన వీర మహిళ సిద్ధం కృష్ణ వేణి, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు సురే సువర్ణ,టిడిపి మండల ఉపాధ్యక్షులు షేక్ ఖైరు, ఎస్‌యంసిచైర్మన్, వెన్నా రాజా రామ్ రెడ్డి, తర్లుపాడు బూత్ కన్వీనర్ షేక్ ఖాసీం వలి, మాజీ కోప్షన్, షేక్ అఫ్రోజ్, జనసేన నాయకులు పఠాన్ కరీముల్లా, గంజరపల్లి మహేష్, కొండెబోయిన సునీల్,గుంటు మోషే, చీకటి శివకాశీ, టిడిపి నాయకులు బొప్పరాజు శ్రీని వాసులు, షేక్ బాషా, షేక్ బాదుల్ల, గుంటు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శక్తి యాప్, 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల డిఎస్పి మోయిన్ సూచనలతో శక్తి టీం ఎస్సై హరిబాబు నాయకత్వంలో వేటపాలెం మండల నాయనిపల్లి వెస్ట్ ,ఈస్ట్ మరియు ఓఆర్‌ఎస్ ప్రాథమిక పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి యాప్ వినియోగం, అత్యవసర సహాయం, మహిళలు–బాలికల రక్షణపై విద్యార్థులకు వివరించారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' పేరుతో మాదక ద్రవ్యాల హానికర ప్రభావాలను తెలియజేశారు. పోక్సో చట్టంపై చైతన్యపరుస్తూ వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## చీరాల నియోజకవర్గంపై రామ్ తాళ్లూరికి వివరాలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మంగళగిరి జనసేన పార్టీ సెంట్రల్ ఆఫీస్‌లో చీరాల నియోజకవర్గ వేటపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయ పరిణామాలు, జనసేన నిర్వహిస్తున్న కార్యక్రమాలపై తాళ్లూరితో చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం నాయకులు చేస్తున్న కృషి, ప్రజల్లో జనసేనకు పెరుగుతున్న ఆదరణపై కూడా వివరాలు అందజేశారు. పార్టీ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నామని మార్కండేయులు తెలిపారు.



## విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విభిన్న ప్రతిభావంతులకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు సుగుణమణి తెలిపారు.వీరికి 100 మీటర్ల పరుగు పందెం,త్రోబాల్ ఆటల పోటీలను నిర్వహించారు. ప్రతిభాకనబరచిన వారు ఈ నెల 29 న బాపట్ల మున్సిపాల్ హైస్కూల్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు మనోరంజని, విజయశ్రీ,భవిత సెంటర్ ఉపాధ్యాయులు లక్ష్మీప్రసన్న, చందన తదితరులు పాల్గొన్నారు



## కేర్ వాలంటీర్ సేవలు అభినందనీయం

చీరాల, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులకు విజయనగరకాలనీ రహదారి లోని బి ఎస్పీ కార్యాలయం లో ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేసి వారికి ఒక పూట భోజన వసతి కల్పిస్తున్న కేర్ వాలంటీర్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనియం అని ఐక్య నగర్ కాలనీ సంక్షేమ ప్రతినిధులు అన్నారు.కేర్ వాలంటీరీ సంస్థ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కాలనికి చెందిన పలువురు విద్యార్థులు ట్యూషన్ సెంటర్ లోని విద్యార్థులకు భోజనం తో పాటు వృద్ధులకు, వితంతువులకు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చదువుతోపాటు ఇతర విభాగంలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయటం జరిగింది. ఎం రత్న కుమారీ, జి మహేశ్వరీ, నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దైవ సహాయం,ప్రశాంత్ రాజు,మరియు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాల్య వివాహాల నిర్మూలనకు, బాల్యవివాహ రహిత బాపట్ల జిల్లాను సాధించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,18 సంవత్సరాల వయస్సు నిండకుండా ఆడపిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరం కాబట్టి, అలాంటి వివాహాలు జిల్లాలో జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని,కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాల్యవివాహాల నిర్మూలన కొరకు 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' లో భాగంగా వందరోజుల ప్రత్యేక కార్యక్రమాలను విద్యాసంస్థలు,గ్రామాలు, పట్టణాలు మరియు దేవాలయ ప్రాంగణాలలో ఏర్పాటు చేసి ప్రజలకు,విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటుచేసి విజయవంతం చేయాలని తెలియజేశారు. బాల్యవివాహాల నిర్మూలనకై సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ( సిఫార్డ్ ) స్వచ్ఛంద సేవా సంస్థ రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిఫార్డ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిన రవి ప్రదీప్,కోఆర్డినేటర్ బడుగు కిషోర్, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ కోఆర్డినేటర్ శుభకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు టిడిపి విస్తృత స్థాయి సమావేశం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శనివారం సాయంత్రంగం .6–00 లకు భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణ మునందు జరుగుతుందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశము నందు ఇప్పటివరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష మరియు కార్యకర్తల సమస్యలు తెలుసుకుని తదనుగుణంగా పరిష్కరించు ప్రయత్నం చేయుట కు కృషి జరుగుతుందన్నారు. భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించుట తదితర విషయాల గురించి ఈ సమావేశము నందు కార్యకర్తల అభిప్రాయములు, నాయకుల సూచనలు, సలహాలు తీసుకొన బడునని సాయి బాబా పేర్కొన్నారు. శనివారం సాయంత్రం గం. 6–00 లకు ప్రతి ఒక్కరూ తప్పక ఈ సమావేశమునకు హాజరు కావలసినదిగా సవినయంగా సాయిబాబా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశ విషయమును మన తోటి కార్యకర్తలు,నాయకులకు, అభిమానులకు కూడా తెలియజేసి,అందరూ సకాలమునకు సమావేశ మునకు హాజరగు విధముగా ప్రయత్నించవలసిందిగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేయుచున్నానన్నారు.

## విజ్ఞాన కేంద్రంలో పర్యటించిన సంచాలకులు దుర్గాప్రసాద్



దర్శి, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం గుంటూర్, కృషి జోన్ సహా వ్యవసాయ పరిశోధన సంచలకులు డా.ఎన్.వి.వి. యస్.దుర్గా ప్రసాద్ దర్శిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురు వారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కృషి విజ్ఞాన కేంద్రంలో చెప్పటిన వివిధ ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించారు. అదేవిధంగా మెంతా తుఫాన్ ప్రభావం జిల్లాలోని వ్యవసాయ, ఉద్యానవన పంటలపై ఎలాంటి ప్రభావం చూపిందో కె.వి.కె, కార్యక్రమ సమన్వయ డా. జి రమేష్ వివరించారు. శాస్త్రవేత్తలు రైతులకు అందుబాటులో రైతులకు అన్నీ రకాల పంటలలో ఉత్పన్నమౌతున్న తీడపీడల సమస్య నుండి గట్టెక్కించే భాద్యత విస్తరణ శాస్త్రవేత్తలదేనని గుర్తుచేశారు. అదేవిధంగా రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొనే నూతన వ్యవసాయ సాంకేతికత, యాంత్రికరణ పద్ధతులను రైతులకు చేరువచేసేలా శాస్త్రవేత్తలు కృషి చేయల్లాన్నారు. వ్యవసాయం ఒక్కటే కాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలను, చిరువ్యాపారులుగా మార్చేందుకు అవసరమైన వృత్తివిద్య, నైపుణ్య శిక్షణా కార్యక్రామాలను నిర్వహించాలన్నారు. అనంతరం కె.వి.కెలోని వివిధ రకాల రికార్డులను తనిఖీ చేశారు.



## ఏపి ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల ప్రకటన

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల ప్రకటనను గురువారం విడుదల చేసారు.డిసెంబర్ రెండొవ తేదీ నుండి ఎన్నికల పక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు.ఎలక్షన్ అధికారిగా అద్దంకి తాలూక అధ్యక్షులు జి. కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారిగా టి.రమేష్ బాబు,అబ్సర్వర్ గా వి సృజన కుమారిని నియమించారు.ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా ఆధాక్ కమిటీ చైర్మన్ పి.నాగేశ్వర రావు, కన్వినర్ బి. ప్రసాద రావు,మరియు జిల్లా మెంబెర్ చింతా శేషు బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తాలూక కార్యవర్గ సభ్యులు కే.శ్రీనివాస్ రావు, అనిల్ కుమార్, కేపీ దాస్, మాల్యాద్రి, రాజశేఖర్, ప్రసాద్, రవి, నాగ శాంతి, రాధిక మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



## పరీక్ష ప్యాడ్స్ భోజన ప్లేట్స్ పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెదగోళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏపీఎస్ ఆర్ టి సి విశ్రాంత ఉద్యోగులు పరీక్ష ప్యాడ్లు,మధ్యాహ్నభోజనానికి అవసరమైన ప్లేట్లును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యయరాలు సుభాషిని మాట్లాడుతూ దాతలు ప్రభుత్వ పాఠశాలకు సహకరించటం ఎంతో ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పులిగడ్డ రామారావు ,వెంకటేశ్వరరావు ,వై ఎస్ రావు ,అసోసియేషన్ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి ఆదంబి బాపూజీ రెడ్డి హేమలత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వెంకయ్య ఆశ్రమంలో రోటరీ అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో మార్టూరు వాస్తవ్యులు సాయి లక్ష్మి విశ్వనాథ్ వివాహం సం దర్భంగా జాష్ఠి సాంబశివరావు, సుజాత, జాష్ఠి నరేంద్ర, అలేఖ్య, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్షులు మాదాల సాంబశివరావు, ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివ రాజేష్ పాల్గొన్నారు.

# కదిరి బాబురావు విద్యాసంస్థలో కెనరాబ్యాంకు ఏటిఎం ప్రారంభం





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండ లంలోని శీలంవారిపల్లె కదిరిబాబురావు విద్యాసంస్థల్లో నూతనంగా ఏర్పాటు చేసిన కెనరాబ్యాంకు ఏటి యంను కెనరబ్యాంకు జనరల్ మేనేజర్(తిరుపతి) పాండురంగ మితంతయా, విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి వసంత దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పూలతో జనరల్ మేనేజర్, బ్యాంకు అధికారులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి ఏటియం ప్రారంభించి అనంతరం నగదు డిపాజిట్, విత్ డ్రాను పరిశీలించారు. అనంతరం జనరల్ మేనేజర్ మాట్లాడుతూ కెనరాబ్యాంకు సేవలను అధ్యాపకులు, విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా విద్యాభివృద్ధికి కెనరబ్యాంకు ప్రత్యేక సహకారం అందిస్తామని అదేవిధంగా నగదు జమ, చెల్లింపులు ప్రతిఒక్కరు ఏటీఎం ద్వారా చేసుకో వాలని అవసరమైన పక్షంలో కెనరబ్యాంకు బ్రాంచి అధికారులను సంప్రదించాలని మెరుగైన సేవలు అందించడం కెనరాబ్యాంకు లక్ష్యం అని అన్నారు. అనంతరం జనరల్ మేనేజరును పార్ధసారథి విద్యాసంస్థల తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారధి వసంత దంపతులు, కెనరాబ్యాంకు తిరుపతి జనరల్ మేనేజర్ పాండురంగ మితంతయా, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి.రాఘవేంద్ర, డివిజనల్ మేనేజర్ వై.శ్రీనివాసులు, కె.లీలాప్రతాప్, సిఎస్‌పురం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పి.సంజయ్ కుమార్, మేనేజర్ జె.సతీష్, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, గ్రామస్థులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 'రైతన్నా - మీ కోసం'

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతన్నల సంక్షేమం అభివృద్ధి కోసం వ్యవసాయ శాఖ అధికారులతో ప్రతి ఇంటికి రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఇంటింటికి వ్యవసాయ శాఖ అధికారులతో గణపవరంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపవరం వ్యవసాయ శాఖ నాయకులు చిన్న మస్తాన్ నాయక్ రైతులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వారి సంబంధించిన భూమి వివరాలు అడిగి తెలుసుకుని రైతులకు ఆదాయం వచ్చే పంటల సాగుపై అవగాహన కల్పించే విధంగా రైతులతో మాట్లాడారు కాగా గ్రామంలోని ప్రతి ఇంటి యజమాని ఇంటి పన్ను చెల్లించడంలో అను గ్రామంలోని ప్రతి ఇంటి యజమాని ఇంటి పన్ను చెల్లించడంలో ఆన్‌లైన్ ద్వారా ఇంటి పన్ను చెల్లించే విధానాన్ని అందరికీ తెలియజేయడం తదితర అంశాలపై వ్యవసాయ శాఖ సహాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమాలు అమలవుతున్న తీరును కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు గ్రామంలోని బీసీ కాలనీలోని వడ్డెర రాజులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమానికి 'రైతన్నా-మీకోసం'

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గురువారం మండలంలోని పెదగోగులపల్లె, రెడ్డిగారికొత్తపల్లె గ్రామాల్లో నిర్వహిస్తున్న రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మక రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు పరిశీలిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో ప్రతిఇంటిని సందర్శించి ముఖ్యమంత్రి సందేశాన్ని వివ రించి వ్యవసాయ పథకాలు అమలు గురించి వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలు అన్నదాత సుఖీభవ, పి.యం.కిసాన్, అగ్రిటెక్, ఫుడ్ ప్రొసీసింగ్, నీటిభద్రత, పంటలసాగు గురించి రైతులకు వివరించి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్లాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికా రంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు తెలియజేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు శరత్ ఆహార్ సూచించారు. గురువారం నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మోపిదేవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు ఈ సందర్భంగా పరిశీల కులు మాట్లాడుతూ దేశంలో అభివృద్ధిని గాలికి వదిలి వేసి బీజేపీ ప్రభుత్వం అదానీ ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేస్తుందని ఆరోపించారు దేశంలో కుల మతాలకు మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని మత తంత్ర దేశంగా మార్చేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు నియోజకవర్గ ఇన్చార్జ్ మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెనుకబడిన అగ్రకు లాల వారికి అభివృద్ధి సంక్షేమ అందించేందుకు ఎంతో కృషి చేసింది అని అందులో భాగంగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ రైతులకు రుణ మాఫీ ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి కాంగ్రెస్ పార్టీ ప్రజల హృదయాలలో చేరగని ముద్ర వేసుకు ందని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీకి అండగా ఉంటూ పార్టీ అభ్యర్థి విజయా లకు రానున్న కాలనీ కృషిచేసి రాష్ట్ర దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయి ంట్ సెక్రెటరీ గంటా అంజిబాబు, నాయకులు కొప్పనాతి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.


## మల్లపాలెంలో పల్లె పండుగ 2.0 సందడి





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మల్లపాలెం గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల్లో భాగంగా పల్లె పండుగ 2.0 కార్యక్రమం గురువారం విశేషంగా సాగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని లబ్ధిదారు శనగ సుబ్బారెడ్డికి కేటాయించిన మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు ఇచ్చే కార్యక్రమంగా గ్రామస్తులు దీన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి ఎర్రగొండ పాలెం నియోజకవర్గ ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు ముఖ్య అతిథిగా విచ్చేసి శంకు స్థాపన చేసారు. గ్రామస్థాయిలో జరుగుతున్న పథకాలు ప్రజల జీవనోపాధి మెరుగు పర్చడమే లక్ష్యమని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పుల్లల చెరువు మండలం టిడిపి పార్టీ కన్వీనర్ పోట్ల గోవింద్, సీనియర్ నేతలు శనగ నారాయణ రెడ్డి, బివి సుబ్బారెడ్డి, పుల్లలచెరువు టిడిపి మాజీ కన్వీనర్ పయ్యావుల ప్రసాదు, నాయకులు మేడికొండ లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ పాతకోటి రామిరెడ్డి తదితరులు పాల్గొని ప్రజలతో మమేకమై పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులైన ఎంపీడీవో, ఏపీఓ మోషే, ఈసీ, నాయకులు ఎంపీటీసీ వెంగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసనపల్లి బక్కయ్య పాల్గొని పథక అమలు విధానంపై వివరాలు అందించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్ర మాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. స్థానిక ప్రజల అభిప్రాయంలో మినీ గోకులం షెడ్డు గ్రామంలో పశువుల సంరక్షణకు దోహదపడట మే కాకుండా ఆదాయాన్ని పెంచే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. పల్లె పండుగ 2.0 ద్వారా గ్రామాల్లో అభివృద్ధి వేగం పెరిగిందని గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. మొత్తం మీద మల్లపాలెం గ్రామంలో జరిగిన ఈ శంకుస్థాపన వేడుక పండుగ వాతావరణంలో జయప్రదంగా సాగి, అభివృద్ధి పట్ల గ్రామ ప్రజల్లో నూతన ఆశలు నింపింది.

## ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు మిరియం కృతజ్ఞతలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియో జకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతూ నిర్ణయం తీసుకున్నా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి మిరియం శ్రీనివాసులు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. గెజిట్ వచ్చిన తరువాత కందుకూరు పట్టణము నందు విజయోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబో తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాన్ని స్వాగతిస్తూ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంతో విజయోత్సవ సభను జరుపుకోనున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ని ఇబ్బం దులు వచ్చినా మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ జిల్లాలో కందుకూరు నియోజకవర్గం కలపటం సంతోషకరమని, త్వరలో కందుకూరు నియోజకవర్గంలోని అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి ఉద్యోగ సంఘాలతో సమావేశమై భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.



## స్వాములకు బిక్షవసతి కల్పించిన సర్పంచ్ పద్మావతి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్ప, శివ, గోవిందా, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు గురువారం సిఎస్ పురం పంచాయతీ సర్పంచ్ శ్రీరాంపద్మావతి, కుటుంబసభ్యులు బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా పీఠం గురుస్వాములు, నిర్వాహకులు బిక్షదాతలు సర్పంచ్ శ్రీరాంపద్మావతి, జె.లక్ష్మీదేవి, కుటుంబ సభ్యులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కూటమి నాయకులు, ప్రముఖులు, మాలధారణస్వాములు, బిక్షదాతలు, స్థానికులు ఉన్నారు.

## స్కూల్ వ్యాన్ భద్రత ప్రమాణాలపై వ్యక్తమవుతున్న అనుమానాలు




వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం రైల్వే స్టేషన్ రోడ్డులో గల శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన స్కూల్ వ్యాన్‌పై విద్యార్థుల తల్లిదండ్రులు పలు అనుమానలు వ్యక్తం చేస్తున్నారు. పిల్లల భద్రతను పణంగా పెట్టి వాహనాన్ని పర్మిషన్లు లేకుండా నడుపుతున్నారేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారయి గతంలో పొట్టి సుబ్బయ్యపాలెం పరిధిలో ఇదే స్కూల్ వ్యాన్ నడుపుతూ ఒక ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి ప్రమాదం కలిగించిన డ్రైవర్ మళ్లీ ఇదే వాహనంలో విధులు కొనసాగిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. అప్పటి ప్రమాదంలో బైక్ ధ్వంసం కాగా వాహనదారుడికి తీవ్ర గాయాలు అయ్యాయి..డ్రైవర్‌కు లైసెన్స్, ఉందా? అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. పిల్లల్ని పాఠశాలకు తరలించే వాహనాలకు కేంద్ర మరియు రాష్ట్ర, ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా ఉండాలి ఏఐఎస్ –204 ప్రమాణాల ప్రకారం స్కూల్ వ్యాన్ తప్పనిసరిగా గోల్డెన్ ఎల్లో కలర్ రంగు కలిగి ఉండాలి. వేటపాలెంలో నడుస్తున్న ఈ స్కూల్ వ్యాన్ ఆ ప్రమాణానికి అనుగుణంగా లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా, వాహనంలో అనుమతికి మించి పిల్లలను ఎక్కిస్తున్న ఘటనలు కూడా తరచూ కనిపిస్తున్నాయని పెద్దలు చెబుతున్నారు. అధికారులు వెంటనే విచారణ చేయాలిపిల్లల రక్షణ దృష్ట్యా ఆ వ్యాన్‌కు సరైన పర్మిట్లు ఉన్నాయా?డ్రైవర్‌కు ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్ ఉన్నదా?వాహనం ఫిట్‌నెస్ సర్టిఫికేట్ సమయానికి రీన్యూ అయిందా?పిల్లల సేఫ్టీ ప్రమాణాలు అమలు చేస్తున్నారా?అనే విషయాలపై పూర్తి స్థాయిలో అధికారులు విచారణ చేయాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత రవాణా శాఖ, పోలీసులు, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. "పిల్లల భద్రత విషయంలో ఏ చిన్న నిర్లక్ష్యం కూడా అశ్రద్ధ. ముందే చర్యలు తీసుకుంటేనే ప్రమాదాలు నివారించగలం" అని వారు పేర్కొన్నారు.